www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -227 గురువారం20 నవంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

## సత్యసాయి సాయి ప్రేమ, సేవా మార్గం

# ప్రపంచానికి ఆదర్శం







అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు

ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి

సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని

పుట్టపర్తి,**నవంబర్ 19ప్రజావినికిడి,** సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తోంది.**మిగతాది 2లో...**

## సర్వమానవ సంక్షేమమే బాబా ధ్యేయం

భూమిపై మనం చూసిన దేవుడు ఆయనే

శతజయంతి ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు



## నేడు బీహార్ సీఎంగా నితీశ్ ప్రమాణం

పదోసారి ప్రమాణం చేయబోతున్న నితీశ్

ఎన్‌డిఏ నేతగా ఏకగ్రీవంగా ఎంపిక..

నేటి ప్రమాణోత్సవానికి మోడీ, అమిత్ షా తదితరుల హాజరు



పాట్నా,**నవంబర్ 19ప్రజావినికిడి,):**బిహార్‌లో నితీశ్ కుమార్ సారథ్యంలో ఎన్డీయే కొత్త ప్రభుత్వం గురువారం కొలువు తీరనుంది. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగియనుండటంతో ముఖ్యమంత్రి పదవికి నితీశ్ కుమార్ బుధవారం సాయంత్రం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను సమర్పించారు. ఎన్డీయే సభ్యుల మద్దతు లేఖను గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని గవర్నర్‌ను కోరారు.**మిగతాది 2లో...**

## ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

ఐదురోజుల కస్టడీకి కోర్టు అనుమతి




హైదరాబాద్,**నవంబర్ 19ప్రజావినికిడి,**
పైరసీ సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవి అరెస్టైన తరవాత పోలీసులు కస్టడీ కోరారు. ఈ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితుడు రవి కస్టడీకి అనుమతిస్తూ హైదరాబాద్ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఐదు రోజుల కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రేపటి నుంచి ఐబొమ్మ రవిని కస్టడీలోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించనున్నారు.**మిగతాది 2లో...**

## దొంగ ఓట్లతో గెలుపు



జూబ్లీహిల్స్‌లో ఎలా గెలిచారో రేవంత్‌కు తెలియదా

బీఆర్‌ఎస్‌కు భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి

జూబ్లీహిల్స్ నాయకులతో వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,**నవంబర్ 19ప్రజావినికిడి,**
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచిందో రేవంత్‌రెడ్డి అంతరాత్మకు తెలుసునని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. కర్నాటక నుంచి మనుషులను తీసుకువచ్చి దొంగ ఓట్లు వేయించారన్నారు. షేక్‌పేట, ఎర్రగడ్డలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారన్నారు. రాయించి, వేయించుకున్న ఓట్లతో జూబ్లీహిల్స్‌లో గెలిచారన్నారు**మిగతాది 2లో...**

## సింగరేణి భవన్ వద్ద కవిత ఆందోళన

అదుపులోకి తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్,నవంబర్ (జర్నలిస్ట్ వార్త):**
నాంపల్లిలోని సింగరేణి భవన్ వద్ద ఆందోళనకు దిగిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. **మిగతాది 2లో...**



## పాలనలో ఇందిరాగాంధీ రోల్ మోడల్

ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం

ఇందిరకు ఘనంగా నివాళి అర్పించిన సీఎం

జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ

హైదరాబాద**నవంబర్ 19ప్రజావినికిడి,**పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు. భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు.**మిగతాది 2లో...**



## మళ్లీ దద్దరిల్లిన మారేడుమిల్లి

ఏపీ అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్

ఏడుగురు మావోయిస్టులు మృతి

వీరిలో ముగ్గురు మహిళలు

: ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్ చంద్ర లడ్హా వెల్లడి



అమరావతి**నవంబర్ 19ప్రజావినికిడి,**
ఏపీలోని అల్లూరి సీతారామ రాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతం మళ్లీ కాల్పుల మోతతో దద్దరిల్లింది. బుధవారం తెల్లవారుజామున జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌ను ఏపీ ఇంటెలిజెన్స్ అదనపు డీజీ మహేశ్ చంద్ర లడ్హా ధ్రువీకరించారు. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టు అగ్రనేత మడ్వి హిడ్మాతో పాటు మరో ఐదుగురి ఎన్‌కౌంటర్ జరిగిన తర్వాతి రోజే ఈ ఘటన చోటు చేసుకోవడం గమనార్హం.**మిగతాది 2లో...**

## పంచాయతీ కసరత్తు షురూ

ఓటర్ల సవరణ షెడ్యూల్ విడుదల

ఏర్పాట్లు మొదలు పెట్టిన రాష్ట్ర ఎన్నికల సంఘం

23న తుది ఓటర్ల జాబితా ఖరారు

డిసెంబర్ రెండో వారంలో నోటిఫికేషన్

బీసీ రిజర్వేషన్లపై పార్టీల మల్లగుల్లాలు

పార్టీల పరంగా రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న బీసీ సంఘాలు

**హైదరాబాద్,నవంబర్ 19ప్రజావినికిడి,**రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల కసరత్తు షురూ అయ్యింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఏర్పాట్లను ముమ్మరం చేసింది. డిసెంబర్ రెండో వారంలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. దానికంటే ముందు ఓటర్ల సవరణ ప్రక్రియ షెడ్యూల్‌ను ఎస్ఈసీ ప్రకటించింది. దీనికి ఈనెల ..23వ**మిగతాది 2లో...**




## నేడు హైదరాబాద్‌లో సీబీఐ కోర్టుకు జగన్

వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించిన కోర్టు

జగన్ వ్యక్తిగత హాజరు మినహాయింపును వ్యతిరేకించిన సీబీఐ

ఆరేళ్లుగా జగన్ కోర్టుకు రావడం లేదని తెలిపిన దర్యాప్తు సంస్థ




**హైదరాబాద్,నవంబర్ 19ప్రజావినికిడి,**
వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సుదీర్ఘ కాలం తర్వాత అక్రమాస్తుల కేసులోనేడు (గురువారం) హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరుకానున్నారు**మిగతాది 2లో...**

# ప్రపంచానికి ఆదర్శం

(మొదటి పేజి తరువాయి)

కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం. చాలా మంది జీవితాలను సత్యసాయి సమూలంగా మార్చేశారు. లక్షల మందిని సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్ధిల్లాలని మోదీ అన్నారు. అంతకు ముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్,నటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందికి మార్గం చూపాయని కొనియాడారు.ప్రేమ, శాంతితో కూడిన వసుదైక కుటుంబ భావన సత్యసాయిదని తెలిపారు. విశ్వశాంతి, విశ్వసేవను బాబా మనకు చాటి చెప్పారని అన్నారు. మానవ జీవితంలో సేవ చాలా ముఖ్యమని సత్యసాయి చెప్పారని గుర్తుచేశారు. అందరినీ ప్రేమించాలి.. అందరికీ సేవ చేయాలి.. ఇదే బాబా నినాదమని వివరించారు. గుజరాత్ భూకంపం వచ్చినప్పుడు బాబా సేవాదళ్ సేవలందించిందని గుర్తుచేశారు. పేదలకు ఎప్పుడు ఆపద వచ్చినా.. బాబా సేవాదళ్ ఆదుకుంటుందని ప్రశంసించారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలందించారనిపేర్కొన్నారు.

------------------

## సర్వమానవ సంక్షేమమే బాబా ధ్యేయం

### శతజయంతి ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు

పుట్టపర్తి,**నవంబర్ 19ప్రజావినికిడి,** విశ్వశాంతి, సర్వమానవ సంక్షేమమే సత్యసాయి బాబా మార్గమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భూమిపై మనకు తెలిసిన.. మనం చూసిన దైవస్వరూపం

సత్యసాయిబాబా అని కొనియాడారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో చంద్రబాబు మాట్లాడారు. ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్, పలువురుమంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మానవసేవే మాధవసేవ అని సత్యసాయి నమ్మి ఆచరించారు. ప్రపంచమంతా ప్రేమను పంచారు. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెప్పేవారు. 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు. 102 విద్యాలయాలు నెలకొల్పారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోంది. ట్రస్ట్‌కు 7లక్షల మందికి పైగా వాలంటీర్లు ఉన్నారు. ప్రభుత్వాల కంటే వేగంగా సత్యసాయి స్పందించేవారు. ఆయన ప్రేమ సిద్ధాంతాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి. సత్యసాయి చూపిన మార్గంలో ముందుకెళ్లాలని చంద్రబాబు అన్నారు. సత్యసాయి సిద్ధాంతాన్ని అందరూ అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన సేవా సిద్ధాంతాలను విశేషంగా అభినందించారు. ప్రపంచం చూసిన ప్రత్యక్ష దైవం, ప్రేమ, సేవలకు ప్రతిరూపం శ్రీ సత్యసాయి బాబా. సత్యసాయి బాబా జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సత్యసాయి బాబా వ్యక్తిత్వంలో ఒక అసాధారణ ఆకర్షణ ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. నాస్తికులని కూడా ఆధ్యాత్మికత వైపు మళ్లించే శక్తి ఆయనలో ఉందని అన్నారు చంద్రబాబు.. 'మానవ సేవే మాధవ సేవ' అనే బాబా సిద్ధాంతమే ప్రపంచానికి నిజమైన సందేశమని సీఎం అన్నారు. సత్యసాయి బాబా ఒకటో తరగతి నుండి పీహెచ్‌డీ వరకు పూర్తిగా ఉచితంగా





విద్య అందించి లక్షల్లో విద్యార్థుల భవిష్యత్తును మలిచారని చంద్రబాబు గుర్తుచేశారు. కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా, ఆస్పత్రులు, నీటి ప్రాజెక్టులు, సేవా సంస్థలు ద్వారా వేలాది మందికి ప్రాణాధారం అయ్యారని తెలిపారు. భక్తులపై అపారమైన ప్రేమ చూపిన సత్యసాయి బాబా, వారిని ఎల్లప్పుడూ 'బంగారూ' అని పిలిచేవారని సీఎం గుర్తుచేశారు. అది ఆయన హృదయపూర్వక ప్రేమకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. 'సత్యసాయి సిద్ధాంతం అందరూ అర్థం చేసుకోవాలి' సూచించారు.. ప్రపంచమంతా ప్రేమను పంచారు.. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెబుతారని తెలిపారు.. 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారిన గుర్తించారు.. ఏకంగా 102 విద్యాలయాలు నెలకొల్పారు.. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారని.. ఏకంగా 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోందని తెలిపారు సీఎం నారా చంద్రబాబు నాయుడు..

# పాలనలో ఇందిరాగాంధీ రోల్‌మోడల్

(మొదటి పేజి తరువాయి)

మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిథ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు. వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. 65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి 8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం డిసెంబరు 9 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ పక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు.ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు

చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలని సీఎం అన్నారు.

# జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లతో గెలుపు

(మొదటి పేజి తరువాయి)

. తెలంగాణ భవన్‌లో బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు, మాగంటి సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించి చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు బీఆర్ఎస్ అండగా నిలిచిందన్నారు. సునీతాగోపీనాథ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల్లా పని చేశారన్నారు. వచ్చే కార్పొరేటర్ ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కాలికి బలపం కట్టుకొని తిరుగుతామన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు.విషాదంలో ఉన్న హరీశ్‌రావు అంకితభావంతో పని చేశారని, స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపు కోసం అందరి కృషి చేద్దామన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉన్నా పూర్తి అండగా ఉంటామన్నారు. ఎవరికి సమస్య వచ్చినా తెలంగాణ భవన్‌కు రావొచ్చునన్నారు. డిసెంబర్‌లోగా సర్పంచ్, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశం ఉందని, స్థానిక ఎన్నికలు పూర్తి కాగానే బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేపడుతామన్నారు. బూత్‌లవారీగా పటిష్టంగా పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. జూబ్లీహిల్స్‌లో 407 బూతుల్లో ఒక్కో



బూత్‌కు 10 మంది చొప్పున పార్టీని పటిష్టం చేసుకోవాలన్నారు. ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలని.. ప్రజా సమస్యలపై పోరాటం ఇప్పటి నుంచే మొదలుపెట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ చేయాలన్నారు. హరీశ్‌రావు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా ఉంటుందన్నారు. జూబ్లీహిల్స్‌లో సాంకేతికంగా మాత్రమే కాంగ్రెస్ గెలుపని.. జూబ్లీహిల్స్‌లో నైతిక గెలుపు సునీత, బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. బీఆర్ఎస్ నేతలు అధైర్యపడాల్సిన అవసరం లేదని, పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 18వేల ఓట్లు మాత్రమే వచ్చాయని.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 75వేల ఓట్లు సంపాదించామని తెలిపారు. మైనారిటీల మద్దతు కోల్పోతున్నామని కాంగ్రెస్ గుర్తించిందని.. బీఆర్ఎస్‌కు భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని, బీఆర్ఎస్‌ను చూసి కాంగ్రెస్ పార్టీ గడగడలాడిపోయిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ, మజ్లిస్ ఒక వైపు, బీఆర్ఎస్ పార్టీ ఒంటరి పోరాటం చేసిందన్న హరీశ్.. అధికార దుర్వినియోగంతో గెలిచిన విషయం రేవంత్‌రెడ్డికి తెలుసునన్నారు. దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ఓడిపోయినా తర్వాత ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిందన్నారు. త్వరలోనే మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తారని, తమను ఇబ్బంది పెట్టిన ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. కేటీఆర్, తలసాని సహా తామంతా కలిసి కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. జీహెచ్ఎంసీ, ఇతర ఎన్నికలకు సిద్ధంగా ఉందామని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# నేడు బీహార్ సిఎంగా నితీశ్ ప్రమాణం

(మొదటి పేజి తరువాయి)

ఇందుకు గవర్నర్ సానుకూలంగా స్పందించారు. నితీశ్ రాజీనామాను వెంటనే ఆమోదించారు. నితీశ్ వెంట గవర్నర్‌ను కలిసి వారిలో ఎల్‌జేపీఆర్‌వీ చీఫ్ చిరాగ్ పాశ్వాన్, ఆర్ఎల్ఎం చీఫ్ ఉపేంద్ర కుష్వాహ తదితరులు ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు దిశగా బుధవారం ఉదయం నుంచి పాట్నాలో వేగంగా పరిణామాలు చోటుచేసుకున్నాయి. జేడీయూ ఎమ్మెల్యేలు సమావేశమై పార్టీ శాసనసభా పక్ష నేతగా నితీశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ లెసిస్లేచర్ పార్టీ నేతలు సైతం సమావేశమై పార్టీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా తిరిగి కొనసాగించాలని నిర్ణయించారు. అనంతరం ఎన్డీయే సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దిలీప్ జైశ్వాల్, సామ్రాట్ చౌదరి, చిరాగ్ పాశ్వాన్, కేశవ్ ప్రసాద్ మౌర్య, విజయ్ కుమార్ సిన్హా, రాజు తివారి సహా ఎన్డీయేకు చెందిన 202 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఎన్డీయే లెజిస్లేచర్ పార్టీ నేతగా నితీశ్ కుమార్ పేరును సామ్రాట్ చౌదరి ప్రతిపాదించగా, ఎమ్మెల్యేలంతా బలపరిచారు. దీంతో నితీశ్ 10వ సారి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. ఈ సమావేశానంతరం నితీశ్ సారథ్యంలోని పలువురు నేతలు గవర్నర్‌ను కలుసుకున్నారు. మరోవైపు, నితీశ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాట్నాలోని గాంధీ మైదానంలో 20వ తేదీ మధ్యాహ్నం 11.30 గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరవుతున్నారు.

# ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

(మొదటి పేజి తరువాయి)

పైరసీ మాఫియాకు సంబంధించిన వివరాలు రాబట్టే పనిలో పోలీసులు ఉన్నారు.వారం రోజుల పాటు ఇమంది రవిని కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో సైబర్ క్రైమ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న జడ్జి.. రవిని ఐదు రోజుల పాటు పోలీసు కస్టడీకి అనుమతించారు. కస్టడీ విచారణలో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసుపై ఈడీ దృష్టి సారించింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పైరసీ మూవీ రాకెట్ ఐబొమ్మ కీలక సూత్రధారి రవిని సైబర్ క్రైమ్ పోలీసులు గత శనివారం కూకట్‌పల్లిలో అరెస్టు చేశారు. ఓటీటీ వేదికల్లోని కంటెంట్ సహా కొత్తగా రిలీజ్ అయిన సినిమాలు పైరసీ చేస్తూ సినీ పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగించాడు. గత ఏడేళ్లుగా ఐ బొమ్మ, బప్పం, ఐవిన్, ఐరాధ టీవీ పేర్లతో వెబ్‌సైట్‌లు నిర్వహించాడు.

# మళ్లీ దద్దరిల్లిన మారేడుమిల్లి

(మొదటి పేజి తరువాయి)

మహేశ్ చంద్ర లడ్హా విలేకరుల సమావేశంలో ఎన్‌కౌంటర్ వివరాలను వెల్లడించారు. నిఘా వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు భద్రతా బలగాలు ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. మంగళవారం జరిపిన ఆపరేషన్‌కు కొనసాగింపుగా తాజా ఎన్‌కౌంటర్ జరిగింది. ఇప్పటి వరకు ఏడుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ముగ్గురు మహిళా మావోయిస్టులు ఉన్నారు. మృతుల్లో శ్రీకాకుళానికి చెందిన మేటూరి జోగా రావు ఎలియాస్ 'టెక్' శంకర్‌తో పాటు జ్యోతి ఎలియాస్ సరిత, సురేశ్ ఎలియాస్ రమేశ్, లోకేశ్ ఎలియాస్ గణేశ్, సైను ఎలియాస్ వాసు, అనిత, షమ్మీ లు ఉన్నారు.శంకర్.. ఏఓబీ ఏరియా కమిటీ మెంబర్‌గా ఉన్నారు. టెక్నికల్ ఆపరేషన్, ఆయుధాల తయారీ, కమ్యూనికేషన్‌లో ఈయనకు మంచి పట్టున్నది. కాగా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా ఎన్టీఆర్, కృష్ణా, కాకినాడ, కోనసీమ, ఏలూరు జిల్లాల నుంచి ఇప్పటికే 50 మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్టు ఆయన చెప్పారు. ఇంత పెద్ద మొత్తంలో మావోయిస్టులు అరెస్ట్ కావటం ఇదే తొలిసారి అని వివరించారు. వీరిలో స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు ముగ్గురు, ప్లాటూన్ సభ్యులు 23 మంది, డివిజినల్ కమిటీ సభ్యులు ఐదుగురితో పాటు ఏరియా కమిటీ సభ్యులు 19 మంది ఉన్నారని వివరించారు. భద్రతా దళాలు 45 ఆయుధాలు, 272 రౌండ్ల బుల్లెట్లు, రెండు మ్యాగజైన్లు, 750 గ్రాముల వైరు, ఇతర మెటీరియల్‌ను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. పోలీసులు.. మావోయిస్టుల కదలికలను ఛత్తీస్‌గఢ్ నుంచి గమనిస్తున్నారనీ, వారి కార్యకలపాల గురించి తెలుసుకున్న తర్వాతే తాజా ఆపరేషన్‌ను చేపట్టినట్టు వివరించారు. ఇక మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న మావోయిస్టుల కూడా పట్టుకునేందుకు బృందాలు రంగంలోకి దిగాయని చెప్పారు.

# సింగరేణి భవన్ వద్ద కవిత ఆందోళన

(మొదటి పేజి తరువాయి)

సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు. సింగరేణి సమస్యలను పరిష్కరించలేని అసమర్థ ప్రభుత్వమని దుయ్యబట్టారు. కార్మికుల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో.. కవితతో పాటు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, అధ్యక్షుడు తిప్పారపు సారయ్య సహా పలువురు నాయకులను నాంపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. సింగరేణి భవన్‌ను కవిత ముట్టడిస్తుందన్న సమాచారంతో పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా.. పోలీసుల కళ్లుగప్పి ఆమె ఆటోలో సింగరేణి భవన్‌కు చేరుకుని ముట్టడికి ప్రయత్నించారు.

# నేడు హైదరాబాద్‌లో సీబీఐ కోర్టుకు జగన్

.(మొదటి పేజి తరువాయి)

ఈ కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించడంతో, కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

గత ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరుకాలేదని, ప్రస్తుతం ఈ కేసుల్లోని డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ఆయన భౌతికంగా హాజరుకావడం తప్పనిసరి అని సీబీఐ వాదించింది. ఈ వాదనతో ఏకీభవించిన న్యాయస్థానం, నవంబర్ 21లోగా వ్యక్తిగతంగా హాజరుకావాలని జగన్‌ను ఆదేశించింది. ఈ నేపథ్యంలో, గడువుకు ఒకరోజు ముందే ఆయన కోర్టుకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల జగన్ కోర్టు అనుమతితో ఐరోపా పర్యటనకు వెళ్లారు. పర్యటన ముగిసిన వెంటనే వ్యక్తిగతంగా హాజరుకావాలని అప్పుడే కోర్టు స్పష్టం చేసింది. అయితే, ఆయన హాజరుకాకుండా మినహాయింపు కోరారు. సీబీఐ అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఆయన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. కాగా, అక్రమాస్తుల కేసులో జగన్ 2013 సెప్టెంబరు నుంచి బెయిల్‌పై బయట ఉన్న విషయం తెలిసిందే.

# పంచాయతీ కసరత్తు షురూ

(మొదటి పేజి తరువాయి)

తేదీని తుది గడువుగా నిర్ణయించింది. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. 2026 మార్చి 31వ తేదీ నాటికి ఎన్నికల నిర్వహించకుంటే గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం ప్రతిపాదించిన రూ.3వేల కోట్ల నిధులు మురిగిపోతాయి. అందువల్ల ఆ నిధుల కోసమైనా, ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావించింది.అదే సమయంలో ఎమ్‌పీటీసీ, జెడ్‌పీటీసీ, ఎంపీపీ ఎన్నికలను బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు తీర్పు వచ్చాకే నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. గ్రామపంచాయతీల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పార్టీపరంగా అమలు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అయితే పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరగవనీ, వాటిని స్వతంత్రంగా నిర్వహిస్తారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్ అభ్యంతరం తెలిపారు. పార్టీ గుర్తులు లేనిచోట్ల పార్టీల పరంగా రిజర్వేషన్లు ఎలా సాధ్యమవుతాయనేది వారి వాదన. అయితే పార్టీ గుర్తులు లేకున్నా, సహజంగా ఆయా పార్టీలు బలపరిచిన అభ్యర్థులే పంచాయతీ ఎన్నికల్లో పోటీపడటం కనిపిస్తుంది. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్‌పార్టీ ఈ ప్రకటన చేసినట్టు తెలుస్తోంది. బీజేపీ కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించింది. బీఆర్ఎస్ ఇప్పటి వరకు దీనిపై స్పష్టత ఇవ్వలేదు. మంత్రివర్గ నిర్ణయాన్ని కొన్ని బీసీ సంఘాలు కూడా వ్యతిరేకిస్తున్నాయి.రిజర్వేషన్ల అంశం తేలాకే ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నాయి. అయితే మంత్రివర్గ నిర్ణయంతో రాష్ట్రంలోని 31 గ్రామీణ జిల్లాల్లోని 12,733 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే తాజా మాజీ సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.530 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉంది. దీనికోసం సర్పంచ్‌ల సంఘం జేఏసీ పలుమార్లు ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించి, ఆందోళనలు చేపట్టింది. అయితే ప్రభుత్వం మాత్రం ఇప్పుడు గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించి, కేంద్ర నిధులు వస్తే, వాటితో పాత బకాయిల చెల్లించాలని భావిస్తుంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం20 నవంబర్ 2025




# జర్నలిస్టులను పట్టించుకోకపోతే ఉద్యమమే..

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజాపాషా (కేపీ)

- తెలంగాణ వచ్చినా.. ప్రభుత్వాలు మారినా..
- రాతమారని జర్నలిస్టుల బతుకులు..
- బీఆర్ఎస్..కాంగ్రెస్..ఎవరొచ్చినా ఏమున్నది గర్వకారణం..?
- జర్నలిస్టులు తెలంగాణ పోరాటం చేయలేదా..
- అక్రిడియేషన్ కార్డులకు ఎందుకు ఇంత జాప్యం ఎందుకు..?
- డీఈఓ చెప్పినా వినిపించుకొని విద్యాసంస్థలు..
- జర్నలిస్టులను కరివేపాకులా నాయకులు వాడుతున్నారు.
- రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల తీరుపై "జర్నలిస్టు కేపీ" సంచలన వ్యాఖ్యలు..
- రాజీలేని పోరాటాల ద్వారానే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం..
- చలో జర్నలిస్టుల రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆందోళన కార్యక్రమం..
- జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి వినతి పత్రం సమర్పణ..







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

తెలంగాణ కోసం ఓవైపు అక్షర పోరాటం చేశాం..మరోవైపు ఉద్యమంలో పాలుపంచుకున్నాం.. తెలంగాణ వచ్చింది.ప్రభుత్వాలు మారాయి..కానీ జర్నలిస్టుల మా రాత మాత్రం మారలేదు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా జర్నలిస్టుల బతుకులు తెల్లారుతున్నాయి.. ఇంకా ఎంతకాలం వేడుక చూస్తారు. అంటూ షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపీ) ప్రభుత్వం పైనా, అధికారుల పైనా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు అక్రిడియేషన్ కార్డులు, విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కోరుతూ బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ను ముట్టడించారు.షాద్ నగర్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా కార్యదర్శి లక్కాకుల రమేష్ కుమార్,ప్రచార కార్యదర్శి నరసింహారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని డివిజన్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున విజయవంతం చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేరిబాయి గణేష్ సైదులు ఆధ్వర్యంలో ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగిన ఆందోళనలో జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ రెండేళ్లు దాటిన ఇప్పటిదాకా జర్నలిస్టులకు కొత్త అక్రిడియేషన్ కార్డులు ఇవ్వకుండా స్టిక్కర్లతో కాలక్షేపం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. దీనివల్ల జర్నలిస్టు వృత్తి నుంచి తొలగించబడిన వ్యక్తులు కార్డులు ఉపయోగించుకుంటుండగా,కొత్త జర్నలిస్టులకు ఇప్పటివరకు కార్డులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారులు, డి పి ఆర్ ఓ తదితరులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.ఉప ఎన్నికలు వస్తే హడావిడిగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి చేతులు దులుపుకున్నారు.. కానీ ఇన్నేళ్లుగా అక్రిడియేషన్ కార్డులు ఇచ్చే విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. పాఠశాలల్లో ఫీజు రాయితీ విషయంలోనూ డీఈవో లేఖలు ఇచ్చిన ప్రైవేటు విద్యాసంస్థలు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇన్నేళ్లుగా రంగంలో ఉంటూ నాయకులకు సేవ చేస్తూ జర్నలిస్టులు సాధించింది ఏమీలేదని అన్నారు. జర్నలిస్టులకు ఫ్లాట్లు ఇస్తామన్న ఆశలు కూడా నీరుగారిపోయాయని పేర్కొన్నారు.మనము సమాజంలో అందరి బాగోగులను పట్టించుకుంటాం..కానీ మన బాగోగులు ఎవరూ పట్టించుకోరు.. ఇక్కడ కూడా మన సమస్యలు మనమే చెప్పుకోవాలి..మనమే రాసుకోవాలి..అంతే తప్ప మనకు ఎవరు మద్దతుగా రారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టులకు వెంటనే కొత్త అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

**బీఆర్ఎస్..కాంగ్రెస్ దొందు దొందే**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే విషయంలో గత పది ఏళ్లలో బీఆర్ఎస్ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించిందని జర్నలిస్టు "కేపీ" అన్నారు.ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండేళ్లకు దగ్గర పడుతున్న ఇప్పటివరకు జర్నలిస్టుల సమస్య ల గురించి ప్రస్తావన లేదని అన్నారు. జర్నలిస్టుల విషయంలో రెండు ప్రభుత్వాలు దొందు దొందే అన్నట్టు వ్యవహరించడం దారుణం అన్నారు. గతంలో జర్నలిస్టుల మహాసభకు ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు ఎన్నో చేస్తామని హామీ ఇచ్చారని,కానీ ఇప్పటిదాకా ఒక్కటి కూడా అమలులోకి రాలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచేసి జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.స్థానికంగా ఎమ్మెల్యేలు కూడా జర్నలిస్టుల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. చూసేవాళ్ళు జర్నలిస్టుల గురించి గొప్పగా చెప్పుకుంటారని,కానీ వాస్తవంలోకి వస్తే పేరు గొప్ప..ఊరు దిబ్బ అన్నట్లుగా జర్నలిస్టుల పరిస్థితి ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలు తీర్చకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ముందుకు తీసుకు వెళ్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమానికి తరలివచ్చిన జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా జర్నలిస్టు రాజేశ్వరి,షాద్ నగర్ జర్నలిస్టులు లక్కకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, ఆంజనేయులు గౌడ్, సాయినాథ్ రెడ్డి, నరేష్,రాకేష్, మన్సూర్ అలీ ఖాన్, సలీం,కృష్ణ,వారణాసి జగన్,షకీల్,అశోక్, ఖాజా సోహెల్, శ్రీకాంత్,శ్రీనివాస్, భైరమోని మహేష్, అదేవిధంగా జిల్లాలోని ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం, ఆమనగల్,చేవెళ్ల, షాద్ నగర్,తదితర నియోజకవర్గాల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి వినతిపత్రం సమర్పిస్తున్న జిల్లా జర్నలిస్టులు

## శ్రీరామ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అమావాస్య అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాయకోటి పవన్ కుమార్

**ప్రజావినికిడి,(కొత్తపేట): నవంబర్19,**కొత్తపేట డివిజన్‌లోని మోహన్‌నగర్ లో శ్రీ రామ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అమావాస్య అన్నదానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ హాజరు కావడం జరిగింది.కార్పొరేటర్ మాట్లాడుతూ,ఈ సత్కార్యానికి ప్రత్యేకంగా ముందడుగు వేసి సేవా భావంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు ఉపేందర్ సింగ్ అలాగే వారి బృందానికికార్పొరేటర్, అభినందనలు తెలియజేయడం జరిగింది.ప్రజలకు సేవ చేయడం,ఆకలితో ఉన్న వారికి అన్నదానం అందించడం అనేది అత్యున్నతమైన పుణ్యకార్యం.ఈ సేవా కార్యక్రమం మరింత విస్తరించి,మరెంతో మంది సేవాభావంతో ముందుకు రావాలని కోరుకుంటున్నాముఈ కార్యక్రమంలో సుర్వి వెంకటేష్ గౌడ్,కొత్తపేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్,జిల్లా నాయకులు వగ్గుల సుందర్ నారాయణ, రింకు గౌర్,సాయి పాటిల్,స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగింది.



## చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డినీ వారి నివాసంలో కలుసుకున్న వికారాబాద్ జిల్లా బీజేపీ నాయకులు

**ప్రజావినికిడి,(పరిగి):**ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకున్న చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని హైదరాబాదులోని వారి నివాసంలో బీజేపీ వికారాబాద్ జిల్లా నాయకులతో కలిసి పరామర్శించిన వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్న బిజెపి వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు,బిజెపి పరిగి నియోజకవర్గం ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉంటూ చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని ఆశ భవన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శులు పాండు గౌడ్,కృష్ణ ముదిరాజ్,జిల్లా కార్యదర్శి భద్రేశ్వర్,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కేశవులు,విజయ భాస్కర్ రెడ్డి,దిషా కమిటీ మెంబర్ జానకి రాం,బిజెపి సీనియర్ నాయకులు రామచంద్రయ్య,బి.హరికృష్ణ,వి.ఆంజనేయులు,బిజెపి



నాయకులు హరికృష్ణ యాదవ్,జాజుల అనిల్,బందయ్య, మంచంపల్లి నరసింహులు,కురువ కృష్,ప్రభు నాయక్,డి.ఆంజనేయులు,మండలాల అధ్యక్షులు, జి,వెంకటయ్య,మూస నరసింహ,బి.మల్లేష్,శ్రీనివాస్,బాలకృష్ణ రెడ్డి,పూడూరు మండల ప్రధాన కార్యదర్శి ప్రకాష్ యాదవ్,పరిగి మండల ప్రధాన కార్యదర్శి జోగు రమేష్,నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మ్యాచ్ లో సిల్వర్ మెడల్ గెల్చుకున్న మ్యాచ్ పాయింట్ క్రీడాకారులు





**ప్రజావినికిడి,(మణికొండ): నవంబర్19,**
యోనెక్స్ సన్రైస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అండర్11 బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ -2025 కడప లో జరుగుతున్న టోర్నీలో మ్యాచ్పాయింట్ అకాడమీ క్రీడాకారిణి లట్టాల శాన్వి,విశాఖ జిల్లా క్రీడాకారిణి ఎవిలిన్ ప్రియాంక్ జోడి అండర్ 11 డబుల్స్ విభాగంలో అద్భుతమైన ఆటతో ద్వితీయ స్థానం గెలుచుకున్నారు. క్వార్టర్ ఫైనల్స్ లో ప్రకాశం జిల్లా క్రీడాకారిణులు కేత లోహిత,హర్షిణి జోడి మీద 15/10 ,15/9 తో సెమి ఫైనల్ మ్యాచ్ లో కృష్ణా జిల్లా క్రీడాకారిణులు అద్వితి,పూనమ్ రేతు జోడి మీద 15/08 ,15/07 స్కోర్ తో గెలిచి ఫైనల్స్ కి చేరుకున్నారు.ఫైనల్స్ లో చిత్తూరు జిల్లా క్రీడాకారిణులు అధ్యా, మధులిక జోడి మీద పోరాడి 15/11,15/17,15/9 స్కోర్ తో ఓటమి పాలయ్యారు.50 నిమిషాల పాటు నువ్వా నేనా అని సాగిన మ్యాచ్ లో చివరకు మ్యాచ్ పాయింట్ జోడి సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు.
కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి పోటీలను చివరి వరకు ఆసక్తిగా తిలకించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మ్యాచ్ పాయింట్ చైర్మన్,హెడ్ కోచ్ వేణు ముప్పాల మాట్లాడుతూ అద్భుతమైన ఆటతో అలరించారని ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.కోచ్ రాధా కృష్ణ,మ్యాచ్ పాయింట్ కోచింగ్ సిబ్బంది వినోద్,సిద్ధూ, శివ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ఘనంగా 18వ మహా పడిపూజ



**ప్రజావినికిడి,(నాగోల్):నవంబర్19,**



నాగోల్ డివిజన్ పరిధి శుభం కన్వెన్షన్ హాల్ లో బుధవారం రామచంద్రన్ నాయర్ గురు స్వామి ఆధ్వర్యంలో 18వ అయ్యప్ప మహా పడిపూజ కన్నుల పండుగ నిర్వహించారు. ముత్యాల నరేష్ స్వామి నిర్వహించిన ఈ 18వ మహాపడి పూజకి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.గురు స్వాములు కొత్త రాఘవేందర్ గౌడ్,కొత్త శ్రీనివాస్ గౌడ్,కొత్త రఘు గౌడ్,కన్నె స్వామి భవ్య నిధి పూజల లో పాల్గొని అయ్యప్ప స్వామిని భజనలు కీర్తనలతో అభిషేకించారు.

# టీఎన్జీఓస్ 12వ వార్షిక క్రీడా కప్పు ఆవిష్కరిణ



**ప్రజావినికిడి, (నాంపల్లి):** తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ (టీఎన్జీఓస్) సెంట్రల్ యూనియన్ 12వ వార్షిక క్రీడా పోటీల్లో భాగంగా,హైదరాబాద్ జిల్లా టీఎన్జీఓస్ యూనియన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 2025లో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు అందించే రామినిని మెమోరియల్ క్రికెట్ విన్నర్స్ కప్పు, రన్నర్స్కు అందించే ఆర్.రంజన మెమోరియల్ క్రికెట్ రన్నర్స్ కప్పు సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు మారమ్ జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) కలిసి లాంఛనంగా ఆవిష్కరించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.గత పన్నెండు సంవత్సరాలుగా తెలంగాణ ఎన్జీఓస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా కార్యవర్గం వార్షిక క్రీడా సంబరాలను ఘనంగా నిర్వహిస్తూ వస్తోంది. హైదరాబాద్లోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రతి సంవత్సరం ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా మారమ్ జగదీశ్వర్ మాట్లాడుతూ, ఉద్యోగుల మధ్య సోదరభావాన్ని, పరస్పర సహకారాన్ని పెంపొందించడంలో క్రీడలు ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. దైనందిన విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని దూరం చేసి,మానసిక ఉల్లాసాన్ని ఇచ్చేందుకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) మాట్లాడుతూ,క్రీడలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న హైదరాబాద్ జిల్లా యూనియన్ కార్యవర్గాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఉద్యోగుల ఆరోగ్యం, ఉత్సాహానికి క్రీడలు దోహదపడతాయని, హైదరాబాద్ జిల్లా యూనియన్ ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనియన్ ప్రతినిధులు కొండల్ రెడ్డి,నరసింహ రెడ్డి, నజీర్ అహ్మద్, పర్వతాలు,సంతోష్, ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడు దాస్య నాయక్,ప్రధాన కార్యదర్శి ఖాదర్ బిన్ హసన్, టీఎన్జీఓస్ యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, టీఎన్జీఓస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్కుమార్, కోశాధికారి జె.బాల్రాజ్,జిల్లా ప్రతినిధులు ఇ.నరేష్, ఖాలేద్ అహ్మద్, శంకర్,ముఖీం ఖురేషి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడ బిడ్డలకు సారే, చీర,పెట్టడం తెలంగాణ సాంప్రదాయం..

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..**

**త్వరలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ..**

**ప్రజావినికిడి, (రంగారెడ్డి):**తెలంగాణ ఆడబిడ్డలకు సారె,చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయమని,కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అన్నారు.బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క,పొన్నం ప్రభాకర్,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,వాకాటి శ్రీహరి,సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో కలిసి ఇందిరమ్మ చీరల పంపిణీ పై వివిధ జిల్లాల కలెక్టర్లు,మహిళా సమాఖ్య సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా రాష్ట్రంలో కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నామని తెలిపారు.ఆడబిడ్డలకు సారె,చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయమని, ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని, నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల



వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు.చీరల పంపిణీ కార్యక్రమం ఒక పండగ వాతావరణంలో చేపట్టాలని సూచించారు.మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండని, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు,వాటికి మహిళలను యజమానులను చేశామని అన్నారు.స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించాం,ఇందిరమ్మ క్యాంటీన్లు,శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశామని,ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నామని తెలిపారు.జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం,కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళు తోందని,పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని మహిళా సమాఖ్య సభ్యులకు వివరించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇవాల్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందని,మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లాల కలెక్టర్లకు, సంబంధిత అధికారులకు,మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రంగారెడ్డి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి,జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి,పిడి డిఆర్డిఎ శ్రీలత,డిపిఓ సురేశ్ మోహన్,మున్సిపల్ కమిషనర్లు,పిడి మెప్మా వెంకట నారాయణ, జిల్లాలోని వివిధ మండలాల మహిళా సమాఖ్య సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులు,మహిళా సమాఖ్య సభ్యులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న ప్రతి మహిళా సమాఖ్య సభ్యులకు ఇందిరమ్మ చీరలు అందించే విధంగా ప్రణాళికను సిద్దం చేసుకొని పంపిణీ చేయాలని,చీరల పంపిణీ కార్యక్రమం విషయం స్థానిక ప్రజాప్రతినిధులకు ముందస్తు సమాచారం అందించి వారిని తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలని,ఎలాంటి వివాదాలకు తావు లేకుండా చీరల పంపిణీ చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# బీకేఎంయూ ఆధ్వర్యంలో డివిజనల్ మెజిస్ట్రేట్ రెవెన్యూ అధికారి ఎన్.ఆర్ సరిత కు వినతిపత్రం అందజేత..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**గత 15 సంవత్సరాల క్రితం గ్రామాలలో కుల వివక్షత, అంటరానితనం రూపుమాపడానికి మండలాల్లో ఉన్న తహశీల్దార్లు,ఎస్సై మిగతా అధికారులు ప్రతి నెల చివరి వారంలో ఒక గ్రామాన్ని సందర్శించి కులవివక్షత, అంటరానితనంపై ప్రజలకు అవగాహన సమావేశాలు నిర్వహించి ఆలయ ప్రవేశాలు చేయించడం సహా పంతి భోజనాలు చేయించడం జరిగేది ఆ మూలంగా గ్రామాలలో ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాల మధ్య స్నేహ పూర్వక వాతావరణం నెలకొని కలిసిమెలసి మెలిగే వారు అది కాల క్రమేణా చేయకపోవడం, అంటరానితనంపై అవగాహన లేకపోవడం




వల్ల మొన్న జరిగిన ఎల్లంపల్లి దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ హత్య గావించడానికి కారణమైంది.కావున ఇప్పటి నుంచి ప్రతి నెల చివరి వారం సివిల్ రైట్స్ డే జరిపి ప్రజలకు కులమతాలపై కులవివక్ష అంటరానితనంపై రాజ్యాంగంలో ఉన్న చట్టాలపై అవగాహన కల్పించి చైతన్యపరచాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. రాజశేఖర్ హత్య లాంటిది రాష్ట్ర వ్యాప్తంగా అనేక హత్యలు జరుగుతున్నాయి. కావున రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేసి సమగ్రమైన ఒక చట్టాన్ని తీసుకురావాలని తమరికి తెలియజేస్తూ వెంటనే సివిల్ రైట్స్ డే జరుపాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా డివిజనల్ మెజిస్ట్రేట్ రెవెన్యూ అధికారి కి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమం లో బీకేఎంయూ జిల్లా ఉప అధ్యక్షుడు జిలేలా వెంకటన్న,సహాయ కార్యదర్శి రమేష్ యాదవ్,సీపీఐ కొందుర్గ్ మండల కార్యదర్శి నర్సింహ,రాజు నాయక్,వీరేశం,పి మనయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు**

**బాధిత కుటుంబానికి 50 లక్షలు పరిహారం ఇవ్వాలి..**

**ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**కులోన్మాదులుగా వ్యవహరించిన కొందరు వ్యక్తులు అత్యంత అమానవీయంగా ఒక దళితుడిని హత్య చేయడం వెనుక ప్రభుత్వ వైఫల్యం..నిర్లక్ష్యం ప్రధాన పాత్ర పోషించాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రాములు అన్నారు.బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం విశ్రాంత ఉద్యోగుల సంఘము కార్యాలయంలో నిర్వహించిన మాదిగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు పార్టీలు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన పాల్గొని ఎల్లంపల్లి గ్రామంలో ఎర్ర రాజశేఖర్ అనే దళితుడిని హత్య చేసిన నేపథ్యంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆయన బుధవారం నాడు గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,
రాజశేఖర్ ను అర్ధరాత్రి కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడి అత్యంత దారుణంగా దహనం చేయడం ఘోరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నెలరోజుల క్రితమే ఈ కేసు వ్యవహారం పోలీసులు దృష్టిలో ఉందని కానీ బాధితుడి కుటుంబాన్నే టార్గెట్ చేసిన పోలీసులు వారిని



బెదిరించడం, పెళ్లికి నిరాకరించడం జరిగిందని అన్నారు. వెంకటేష్(అమ్మాయి తండ్రి) మృతుడి ఇంటికి వెళ్లి రాజశేఖర్ ను బయటికి తీసుకు వెళ్లినప్పుడే అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిందని, అయినప్పటికీ విచారణలో నిర్లక్ష్యం చేయడం వల్ల రాజశేఖర్ మరణించాడని పేర్కొన్నారు. తమ్ముడు ప్రేమకు సంబంధించి అన్నను ఒకవైపు పోలీసులు వేధించడం, మరోవైపు యువతి తండ్రి హత్యకు పాల్పడడం అత్యంత దారుణం అన్నారు.రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో ఆసిఫాబాద్లో శ్రావణి హత్య కూడా జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికి 142 కుల దురహంకార హత్యలు జరిగాయని అన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రి గాని ఈ వ్యవహారంపై స్పందించకపోవడం దారుణం అన్నారు. ఇకనైనా దీనిపై శాసనసభలో చర్చించి కులాంతర వివాహాల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆ సంఘటన నిరసిస్తూ ఈనెల 20 21న రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలకు పిలిపిస్తున్నట్టు ఆయన ప్రకటించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు రాబోయే రోజుల్లో ఈ సంఘటనపై చేసే కార్యక్రమాల్లో మా ఆ సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేయడంలోనే వెనుకాడమని స్పష్టం చేశారు.రాజశేఖర్ కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలని అన్నారు. అదేవిధంగా వారి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని వారి కుటుంబానికి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.పోలీసులు ఇకనైనా దళితులకు రక్షణ కల్పించకపోతే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అంజయ్య కార్యదర్శి కందుకూరి జగన్ ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ సిపిఎం డివిజన్ కార్యదర్శి కార్యదర్శి ఎన్.రాజు, సాయిబాబు,కొంగరి నర్సింలు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్,బేరి శ్రీనివాస్, ప్రజా సంఘాల కుల సంఘాల కళాకారులు నాయకులు తదితరులు ఉన్నారు.

# సీఎస్కే విల్లాస్ లోని సమస్యలను మున్సిపల్ కమిషనర్ కు వివరించిన కమిటీ సభ్యులు

**వినతి పత్రంపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి**

**ప్రజావినికిడి,(షాద్ నగర్),**పట్టణంలోని సీఎస్కే విల్లాస్ లో విల్లాలు ఖరీదు చేసి యజమానులుగా మారిన సీఎస్కే విల్లాస్ లోని సమస్యలు ఎక్కడికక్కడే తిష్ట వేసి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిపోయాయి.విల్లాస్ లోని సమస్యలు అన్నిటిని తీర్చాలని ఈ రోజు సీఎస్కే కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్టర్ నెంబర్-561/2025) ఆధ్వర్యంలో,షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ ను కలిసి కాలనీ సమస్యలపై వినతి పత్రం అందించారు.కాలనీలో ఎదురవుతున్న ప్రధాన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు.ప్రధాన సమస్యలు,రహదారుల దుస్థితి,స్ట్రీట్ లైట్స్ పని చేయకపోవడం



డ్రైనేజీ సమస్యలు,కాలనీ వీధుల వెంట పెరిగిన పిచ్చిమొక్కల కారణంగా ప్రజలకు కలుగుతున్న ఇబ్బందుల గురించి ఈ సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి ని అభ్యర్థించినట్టు కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ సభ్యులు సమర్పించిన వినతి పత్రంపై సమస్యలను పరిష్కరిస్తామని కమిషనర్ సునీత రెడ్డి స్పందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అరటి యాదయ్య, అధ్యక్షులు బంటారం మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఇంజమూరి గోపాల్,పోలేపల్లి రమేష్ గౌడ్,కోశాధికారి మ్యాన బాలకృష్ణ ,జాయింట్ సెక్రెటరీ బిక్షపతి,దత్తు సలహాదారు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఊపిరి ఆగకూడదంటే సిగరెట్లు ఆపాలి..!

**పొగతాగేవారిలోనే ఎక్కువగా సీఓపీడీ..**

**ఊపిరితిత్తుల్లో నయం చేయలేని వ్యాధి..**

**రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్..**




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీఓపీడీ) అనేది ఎక్కువకాలం పాటు పొగ తాగడం,లేదా పీల్చడం వల్ల ఊపిరితిత్తుల్లో వచ్చే తీవ్ర సమస్య.దీన్ని పూర్తిగా నయం చేయడం దాదాపు సాధ్యం కాదు. మధుమేహం, రక్తపోటు లాంటివి మన చేతుల్లో లేని, మనం నియంత్రించలేని వ్యాధులు.అదే సీఓపీడీ అయితే మనం సిగరెట్లు కాల్చకుండా ఉంటే చాలు..మన దరి చేరదు. కాలుష్యం బారిన పడకుండా, పొగ తాగకుండా ఉంటే చాలావరకు పెద్దవయసులో ఈ వ్యాధి రాకుండా చూసుకోవచ్చు.అంటే మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది. దురలవాట్లకు దూరంగా ఉంటే ఇలాంటి సమస్యలు మీ దరిచేరకుండా ఉంటాయి.అందువల్ల ఊపిరి ఆగిపోకుండా ఉండాలంటే సిగరెట్లు కాల్చడం ఆపాల్సిందే అని రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు తెలిపారు.
అంతర్జాతీయ సీఓపీడీ డే సందర్భంగా నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రిలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.
సీఓపీడీని వీలైనంత ముందుగా గుర్తిస్తే అప్పటివరకు ఊపిరితిత్తులకు అయిన నష్టాన్ని కొంతవరకైనా తగ్గించే అవకాశం ఉంటుంది. సాధారణంగా 60 ఏళ్ల తర్వాతే ఈ వ్యాధి లక్షణాలు బయటపడతాయి. అప్పుడు ఊపిరి అందడం కొంత తగ్గుతూ ఉంటుంది. ఎప్పుడో 20లలో చేసిన తప్పులకు 60లలో పడే శిక్ష ఇది. దీన్ని గుర్తించడానికి ఉన్న ఏకైక పరీక్ష.. పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ (పీఎఫ్టీ)సాధారణంగా దీనికి రూ.3వేల వరకు ఖర్చవుతుంది. అయితే, సీఓపీడీ డే సందర్భంగా కామినేని హాస్పిటల్స్ వారు ఈ నెల 22వ తేదీ వరకు రూ.400కే ఈ పరీక్షను, పల్మనాలజిస్టు కన్సల్టెన్సీని అందిస్తున్నారు. పొగతాగే అలవాటు ఉన్నవారు.ఇప్పటికే ఇబ్బంది పడుతున్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకుని మీ ఆరోగ్యాన్ని సంరక్షించుకొండి.
సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,రోజుకు 10 సిగరెట్ల చొప్పున 20 ఏళ్లు కాల్చినా,లేదా 20 సిగరెట్ల చొప్పున పదేళ్లు కాల్చినా సీఓపీడీ వచ్చే అవకాశం ఉంటుంది. ఇది సాధారణంగా 60 ఏళ్లు దాటిన తర్వాతే బయటపడే సమస్య. ఎప్పుడో సిగరెట్లు కాల్చి తర్వాత మానేశాం అనుకున్నా కూడా అప్పటికే ఈ నష్టం జరిగి ఉండొచ్చు. దాని లక్షణాలు మాత్రం 60 ఏళ్ల తర్వాత క్రమంగా మన రోగనిరోధక శక్తి తగ్గినప్పుడు బయటపడతాయి. సిగరెట్లు కాల్చడమే కాక..పొయ్యి పొగ ఎక్కువగా పీలుస్తున్నా, తీవ్రమైన వాయుకాలుష్యానికి గురైనా కూడా ఈ ఇబ్బంది వచ్చే అవకాశం ఉంటుంది. అలాగని సిగరెట్లు కాల్చేవారందరికీ ఇది వస్తుందని చెప్పలేం. కేవలం 20% మందిలో మాత్రమే ఇది కనపడుతోంది.ఈ వ్యాధి ఉన్నవారు తప్పనిసరిగా న్యుమోనియా టీకా, ఇన్ఫ్లుయెంజా టీకాలు



వేయించుకోవడం మంచిది.సీఓపీడీ వల్ల ఊపిరితిత్తుల్లోని శ్వాసనాళాలు బాగా సన్నబడిపోతాయి. అందువల్ల ఊపిరి అందడం కష్టమవుతుంది. ఆస్థమా ఉన్నవారికైతే దాన్ని పూర్తిగా నయం చేయగలం.కానీ సీఓపీడీని మాత్రం పూర్తిగా నయం చేయడం అసాధ్యం. పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ అనే పరీక్ష ద్వారానే దీన్ని గుర్తించగలం. అందువల్ల పొగతాగే అలవాటు ఉన్నా,పొగ వచ్చే పొయ్యిలను ఎక్కువ కాలం ఉపయోగించినా, తరచుగా వాయుకాలుష్యానికి గురవుతున్నా ఈ పరీక్ష చేయించుకోవడం మంచిది. ఊపిరితిత్తులు మరింత పాడవ్వకముందే వాటిని కాపాడుకోవాలి అని చెప్పారు.

# ఇందిరా గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించిన కూన శ్రీశైలం గౌడ్



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసంలో బుధవారం ఇందిరా గాంధీ జన్మదినం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ,గరిబీ హఠవో,రైతుల సంక్షేమం,మహిళ సాధికారత,సాంకేతిక రంగం అభివృద్ధి,బ్యాంకుల జాతీయకరణ వరకు పేదల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు.భారతదేశ ప్రజాసౌమ్య బలాన్ని ప్రపంచదేశాలకు తెలియపరిచిన వీరనారి ఇందిరా గాంధీ అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళకాంగ్రెస్నాయకురాలు,యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవదల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ జయంతి నివాళి



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**గరిబీ హఠావో నినాదంతో దేశంలోని పేదల ఆకలి తీర్చిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీకే దక్కుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.భారతదేశ ప్రథమ మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ,దేశ సేవకై తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వ%శీ%,మహ్మద్ ఇబ్రహీం,చెంది తిరుపతి రెడ్డి,గిరిజన ఆదివాసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ రఘు నాయక్,కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి,ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్,ఖదీర్,ఇసాక్,ముబారక్ అలీ ఖాన్,పాషా,మాధవలు యాదవ్,బచ్చలి నరేష్,అశోక్,మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారం పద్మశాలి కార్తీకమాస వనభోజన మహోత్సవం విజయవంతం

**పద్మశాలి కార్తీకమాస వనభోజన మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ**





**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామారం డివిజన్ లో జరిగిన పద్మశాలి కార్తీకమాస వనభోజన మహోత్సవం నకు సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ముఖ్య అతిధిగా హాజర య్యారు.ఈ సందర్భంగా వారికి నిర్వాహకులు స్వాగతం పలికారు. కార్యక్రమ నిర్వాహకులు,ప్రజలు వారిని సాదరంగా ఆహ్వానించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం నిర్వాహకులు శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ, పూర్వీకులు మన ప్రయోజనాలను కోరి అనేక ఆచారాలను, సంప్రదాయాలను ఏర్పరిచారని, సామూహిక జీవన విధానాన్ని అలవాటు చేసే వన భోజన కార్యక్రమం అలాంటిదేనని అన్నారు. వన భోజనాలకు వచ్చిన వారికి పేరుపేరునా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఆ రోజుల్లో ప్రజలు ఆధ్యాత్మిక, సామాజిక ప్రయోజ నాలను ఆశించి వన భోజనాలు జరుపు కునేవారని అన్నారు. కానీ కాల క్రమంలో కులాల వారీగా వన భోజనాలు జరుపు కునే ఆచారం వచ్చిందని తెలిపారు. ఒకరి కోసం అందరూ, అందరి కోసం ఒకరూ సహకరించుకుంటూ పోతే ప్రజల మధ్య సహృద్భావ సంబంధాలు పెంపొంది వసు దైక కుటుంబంగా వర్ధిల్లుతాతమనీ, సత్సంబంధాలు పెరిగి ఉన్నతంగా ఎదగడానికి తోడ్పడుతుందని స్పష్టం చేశారు.వన భోజనాలతో ప్రజల మధ్యసాన్నిహిత్యం పెరిగి, వైవాహిక సంభందాలతో కుటుంబ బంధాలు మరింత బలపడతాయని మంత్రి సత్యనారాయణ అన్నారు.వన భోజనాలనునిర్వహించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పద్మశాలి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షులరాలు గుంటుక రూప, పద్మశాలి సంఘం మహిళా పట్టణ అధ్యక్షురాలు పరండ్ల శారదా,పద్మశాలి సంఘం యూత్ రాష్ట్ర అధ్యక్షులు గుండేటి శ్రీధర్,గాజులరామారం పద్మశాలి సంఘం నాయకులు సాయినాథ్ నేత, కస్తూరి బాలరాజు, తెలంగాణ సాయి, సీనియర్ జర్నలిస్ట్ లు ఈనాడు శ్రీనివాస్,టి. రమేష్,బూరెలా ముకేశ్,దూలప్ప,శ్రీదేవి నాగభూషణం, పాండు,జి రాజశేఖర్,టాక్స్ శ్రీనివాస్,గోసిక్ శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# సమీకృత వసతి గృహములలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి జీతాలు చెల్లించండి




**ప్రజావినికిడి,(షాద్ నగర్):ం**
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖలో పని చేస్తున్నా పొరుగు సేవల సిబ్బందికి గత 10 నెలలుగా వేతనాలు ప్రభుత్వం చెల్లి%శీ%చడం లేదు.పై అధికారులును అడగగా గత 5 నెలల నుండి కాలయాపన చేస్తూ గడుపుతున్నారు. మరియు ఏజెన్సీ వారిని అడగండి అంటున్నారు.ఏజెన్సీ వారిని అడగగా వారు ఇంకా ప్రభుత్వం నుండి నిధులు రాలేదు.అని చెబుతున్నారు.అవుట్ సోర్సయింగ్ సిబ్బంది కుటుంబల పోషణ కూడా ఇబ్బందిగా వుంది ఇకనైనా వేతనాలు చెల్లిచాలని కోరుకుంట్టున్నాము. లేనిచో విధులకు హాజరు కాకుండ ధర్నా చెప్పాడుతమని హెచ్చరిస్తున్నాము.

# పార్టీలో ఉంటూనే సొంతవారిపై పోస్టులు

**ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదు -కార్యకర్తలకు బిజెపి చీఫ్ రామ్ హెచ్చరిక**

హైదరాబాద్**నవంబర్ 19ప్రజావినికిడి,**

:పార్టీ కార్యకర్తలకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు వార్నింగ్ ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు ఎవరైనా సరే ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం
అని హెచ్చరించారు. టైమ్ కూడా ఇవ్వం అని, అవసరం అయితే జైలుకు పంపిస్తాం అని కార్యకర్తలతో అన్నారు. కొందరు తాము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే పోస్టింగ్‌లు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిత్వంను అస్సలు చంపుకోవద్దని సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి రామచందర్ రావు విజ్ఞప్తి చేశారు. బీజేపీ సోషల్ మీడియా, లీగల్ సెల్ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడారు. 'పార్టీ కార్యకర్తలు ఎవరైనా ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం, టైమ్ కూడా ఇవ్వం. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫేక్ అకౌంట్స్ ద్వారా బీజేపీపై పోస్టులు పెడుతున్నాయి. పార్టీ నేతలు ఒక మంత్రి దగ్గరకు వెళితే.. పిర్యాదు చేసేందుకు వెళ్లారని రాశారు. ఆ పేపర్ మీద రూ.5 కోట్ల పరువు నష్టం దావా వేశాం. మేము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే పోస్టింగ్‌లు పెడుతున్నారు. కేసులు పెట్టీ జైలుకు పంపిస్తాం. ఇప్పటికే కేసులు పెట్టాం. పార్టీ మీద



ఎవరు పోస్టులు చేసినా కౌంటర్ ఇవ్వండి. బీజేపీ చిల్లర రాజకీయాలకు భయపడదు. దమ్ముంటే ముందుకు వచ్చి మాట్లాడండి' అని రామచందర్ రావు అన్నారు. 'డబ్బులిస్తే ఏది పడితే అది రాస్తున్నారు, మాట్లాడుతున్నారు. ఎవరిని ఉపేక్షించేది లేదు. యూట్యూబ్‌లో మాట్లాడుతున్నారు. ఒకరు దుబాయ్, మరొకరు అమెరికాలో ఉండి తిడుతున్నారు. మీరు ఇండియాకు రండి మీ సంగతి చెబుతాం. పార్టీ కార్యకర్తలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ నేతలు ఎవరిని ప్రోత్సహించినా, వాటిని ఫార్వర్డ్ చేసినా సిరియస్ యాక్షన్ ఉంటుంది. నా మీద కూడా ఫేక్ వార్తలు వస్తాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు వార్నింగ్ ఇస్తున్నా, మా మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేయకండి. సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి విజ్ఞప్తి చేస్తున్నాం.. మీ వ్యక్తిత్వంను చంపుకోవద్దని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కోరారు.

# ఎస్ఎన్‌డిపి నాలా పనులను వేగవంతం చేయాలని ఆదేశించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..



**ప్రజావినికిడి,(మహేశ్వరం):**మహేశ్వరం నియోజకవర్గంలోని జలపల్లి మున్సిపాలిటీ నబిల్ కాలనీలో జరుగుతున్న ఎస్ఎన్‌డిపి నాలా పనులను మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఎస్ఎన్ డి పి నాలా పనులు ఎందుకు నత్తనడక నడుస్తున్నాయని,ఈ కాలనీలో స్థానిక ప్రజలు చాలా కాలంగా మురుగునీరు,వర్షపు నీటి సమస్యల కారణంగా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. పనులు ఇంకా ఎందుకు పూర్తి కాలేదో అధికారులు సమగ్రంగా సమీక్ష చేసి,వెంటనే సిబ్బందిని పెంచి పనులను వేగవంతం చేయాలి అని స్పష్టం చేశారు.అధికారులను త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ వెంకటరామ్,డీఈ, ఏఈ,ఎస్ఎన్‌డిపి విభాగాధికారులు, నాయకులు కృష్ణారెడ్డి, అబ్దుల్లా సహా నబిల్ కాలనీ నివాసులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

## బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి



ప్రజావినికిడి,(షాద్ నగర్): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బుధవారం తమిళనాడులోని కోయంబత్తూర్ లో బటన్ నొక్కి 21వ విడుత పీయం కిసాన్ డబ్బులు 2000 రూపాయలు 11 కోట్ల మంది రైతుల ఖాతాలలో 22000 కోట్ల రూపాయలు జమ చేయడం పట్ల బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సూర్యచంద్రులు గతి తప్పిన నరేంద్రమోడీ మతి తప్పరని కొనియాడారు. తమ ఖాతాలలో 2000 రూపాయలు జమ చేయడం పట్ల దేశంలోని రైతాంగం ఆనందానికి అవధులు లేవని పేర్కొన్నారు. రైతులకు కొండంత అండగా ఉంటూ వారి ఆదాయాన్ని రెట్టింపు చేయడం కోసం మోడీజీ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా నిధులను జమ చేయాలని అన్నారు.ఈసారి అధిక వర్షాల వల్ల వంట దిగుబడులు పెద్దగా రాలేదని సకాలంలో రైతు భరోసా జమ చేయడం వల్ల రైతన్నలకు కష్టాల గండం తప్పుతుందని సూచించారు.అలాగే యాసంగికి రావాల్సిన 500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.

# పెండింగ్ లో ఉన్న సిసి రోడ్ నిర్మాణ పనులను పూర్తి చేయించాలని రావుల శేషగిరికి వినతిపత్రం..

**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంపి125 డివిజన్ పరిధిలోనీగాజులరామారం డివిజన్ భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు దీవి గోపాలకృష్ణ,నిమ్మ ప్రతాప్ రెడ్డి వై. పాండు కే. నర్సింగరావు వారు సీసీరోడ్ల పెండింగ్ లో ఉన్న మిగితానిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయించాలని బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మోర్చా ఓబీసీ ఉపాధ్యక్షులు లక్కోజి మురళీకృష్ణ తదితరులు.



# వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ ను సందర్శించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
బుధవారం రోజు వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ నందు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆకస్మికంగా పర్యటించారు.ఈ సందర్భంగా పలువురు మందుల కొరత మీద పలు సమస్యలు సుధీర్ రెడ్డి కి వివరించారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ఇట్టి హాస్పిటల్ కు ప్రతినిత్యం 1200 మంది ఔట్ పేషెంట్లు,ఈ.హెచ్.ఎస్.వారు 200 మంది,నెలకు దాదాపు 300 డెలివరీలు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు.అత్యంత రద్దీగా ఉండే హాస్పిటల్ నందు ఇదొకటి అని అన్నారు.దాదాపు మూడు నెలల క్రితం ప్రజాఅవసరాల దృష్ట్యా సీ.టీ.స్కాన్ యంత్రం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.అట్టి సీ.టీ.స్కాన్ యంత్రం ఇప్పటికే హాస్పిటల్ నందు అమర్చడం జరిగింది అని అన్నారు.ఇట్టి సీ.టీ.స్కాన్ కోసం నూతన ట్రాన్స్ఫార్మర్స్ అవసరం ఉన్న నేపథ్యంలో సుధీర్ రెడ్డి స్థానిక ఎలక్ట్రిక్ డీ.ఈ.కి ఫోన్ చేసి నూతన ట్రాన్స్ఫార్మర్స్ ఎర్పాటు చేయాలని ఆదేశించారు.అలాగే హాస్పిటల్ నందు



పేషెంట్స్ కోసం లిఫ్ట్ కూడా మంజూరు అయింది అని అతి త్వరలోనే పనులు ప్రారంభం కావడం జరుగుతుంది అని అన్నారు.అలాగే హాస్పిటల్ ఆవరణలో ప్రజల సౌకర్యం కోసం ఫార్మసీ రక్త నమూనా సేకరణ కోసం స్థలం కేటాయించిన నేపథ్యంలో అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు.లోపల రద్దీ నివారణలో భాగంగా అతి త్వరలో లోపల నుంచి బయటకు పార్మసీ తరలించడం జరుగుతుంది అని అన్నారు.అలాగే హాస్పిటల్ బయట ఉన్న స్థలంలో పార్కింగ్ కోసం అప్పటి ఎన్.జీ.ఓస్.సొసైటీ వారిని అనుమతి అడగడం జరిగింది వారు దయతో ప్రజా అవరసరాల కోసం ఇవ్వడం జరిగింది అని అన్నారు.దానికి గాను ఎన్.జీ.ఓస్.సొసైటీ వారికి ధన్యవాదాలు తెలిపారు.అలాగే హాస్పిటల్ నందు మందుల కొరత మీద హాస్పిటల్ సిబ్బంది మీద ఆగ్రహం వ్యక్తం చేశారు.హాస్పిటల్ కు వచ్చే పేషెంట్స్ అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.అతి త్వరలోనే సీ.టీ.స్కాన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు దామోదర్,జయమాల,రాజన్,అనిల్ కుమార్,వినయ్ కుమార్,బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్,మాధవరం నర్సింహారావు,ముద్దగోని సతీశ్ గౌడ్,పొగుల రాంబాబు,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.


# కడారి యాదయ్య అంతిమ యాత్రలో పాల్గొన్న డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్



**ప్రజావినికిడి,(అడ్డగూడూరు): ప్రతినిధి,నవంబర్ 19,**
అడ్డగూడూరు మండలం మానాయికుంట గ్రామ నివాసి కడారి యాదయ్య అకాల మారణాన్ని చింతిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి అంతిమయాత్రలో పాల్గొన్న పవన్ సాయి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్, వారితో పాటు కార్యక్రమంలో సింహాద్రి యాదవ్,రాజు యాదవ్ నోముల శంకర్ యాదవ్,యాదవ సంఘం నాయకులు మధు గౌడ్ తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కాపురి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యంను దళారులకు అమ్ముకోవద్దు

## వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జూపల్లి



కొల్లాపూం**నవంబర్ 19ప్రజావినికిడి,**
రైతులు పండించిన ప్రతీ గింజనూ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మద్దతు ధరలతో కొనుగోళ్లు జరుగుతున్నాయని అన్నారు. రైతులు తమ ధాన్యం అమ్మకం కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు.
నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎన్మన్‌బెట్ల గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఎన్మన్‌బెట్ల నుంచి తుంకుంట గ్రామం వరకు బీటీ రోడ్డు, గ్రామానికి విద్యుత్తు సబ్ స్టేషన్‌ను మంజూరు చేయాలని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు మంత్రిని కోరారు. వీరమాయిని చెరువుకు గతంలో టెండర్లు తీసుకున్న కాంట్రాక్టర్‌ను రద్దు చేసి కొత్త కాంట్రాక్టర్‌కు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

# రాజశేఖర్ హత్య లో పోలీస్ పాత్ర పై విచారణ జరపాలి

**నిందితునికి సహకరించిన ఏఎస్ఐ శ్రీరాములు , షాద్ నగర్ ఎస్సై శ్రీకాంత్, మొయినాబాద్ ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి లపై కేసు నమోదు చేసి,ఉద్యోగం నుంచి తొలగించాలి..**

**బాధిత కుటుంబానికి మూడెకరాల భూమి, 50 లక్షల రూపాయల నష్టపరిహారం ,**

**కులోన్మాద పరువు హత్య గావించబడ్డ రాజశేఖర్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, ఆ కుటుంబప్రాణ రక్షణకు ప్రభుత్వమే ఉచిత లైసెన్సుడు గనులు ఇవ్వాలి..**

**ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులను ఉరితీయాలి..ఈ హత్యపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరగాలి..**

**రౌండ్ టేబుల్ సమావేశంలో షాద్ నగర్ మాదిగ ఐక్యవేదిక నాయకుల డిమాండ్..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది, బీఎస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజశేఖర్ కులోన్మాద పరుహత్య ప్రత్యక్షంగా పరోక్షంగా ఉన్న సూత్రధారులు పాత్రధారులపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు, అంతేకాకుండా ఈ పరువు హత్యలు పోలీస్ పాత్ర పై విచారణ జరపాలని నిందితునికి సహకరించిన ఏఎస్ఐ శ్రీరాములు షాద్నగర్ ఎస్సై శ్రీకాంత్ మోయినాబాద్ ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి లపై కేసు నమోదు చేసి ఉద్యోగం నుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని పోలీసు ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు. పరువు హత్య కావింపబడిన రాజశేఖర్ కుటుంబం రోడ్డున పడ్డదని ప్రభుత్వం తక్షణమే ఆ కుటుంబానికి మూడెకరాల భూమి 50 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని హత్య చేయబడ్డ మృతుడి రాజశేఖర్ భార్య కు, ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ప్రభుత్వం ఉచిత నివాస స్థలాన్ని ఇవ్వాలని,ప్రేమ వివాహం చేసుకున్న ఎర్ర చంద్రశేఖర్ మరియు భవానీలకు నిందితుల నుంచి ప్రాణహాని ఉన్నందున ప్రభుత్వమే ప్రాణరక్షణకు ఉచిత లైసెన్స్ గనులను ఇవ్వాలని డిమాండ్ చేశారు,అదేవిధంగా ఈ హత్య కేసు విషయంలో జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరిపి, ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి నిందితులను ఉరి తీయాలని డిమాండ్ చేశారు అంతే కాకుండా కులాంతర మతాంతర వివాహం చేసుకున్న ప్రేమ జంటలకు ప్రభుత్వం చట్టం తీసుకురావాలని ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. షాద్నగర్ నియోజకవర్గం లో అన్ని పార్టీలలో దళితులుగా మనమే ఉన్నామని,మనకోసం ఏ రాజకీయ పార్టీ రాలేదని నాయకులు ఆక్రోషం వ్యక్తం చేశారు. పోలీస్ శాఖ చట్టపరంగా నడుచుకోవాలని, లేనిపక్షంలో ప్రజలే చట్టాన్ని చేతిలోకి తీసుకుంటారని అందుకు పోలీస్ శాఖ నే బాధ్యత వహించాల్సి వస్తుందని నాయకులు తెలిపారు. ఐక్యవేదిక నాయకులందరూ 23-11-2025 ఆదివారం నాడు చలో ఎల్లంపల్లి కార్యక్రమానికి పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు



పెంటనోళ్ల నరసింహ మాదిగ,టిఆర్ఎస్ పార్టీ నాయకులు మీసాల రమేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు కర్రోళ్ల సురేందర్, టిఎంఆర్పిఎస్ సింగపాల జంగయ్య, ధర్మ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గంట్లవెల్లి రాకేష్,సిపిఎం పార్టీ జిల్లా నాయకులు.. రాజు,తెలంగాణ ప్రజాపంటు నాయకులు అర్జునప్ప, వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు కందుకూరి జగన్, కెవిఎన్ పి ఎస్
నాయకులు మోహనకృష్ణ,కెవిఎస్ ఎస్ నాయకులు గూడెం చెన్నయ్య, గిరిజన సంఘం నాయకులు ఈశ్వర్ నాయక్, భారత నాస్తిక సంఘం ప్రతినిధి రాధాకృష్ణ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఫరక్ నగర్ అధ్యక్షులు దొడ్డి రవీందర్,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ప్రతినిధి బి.రాజు,ఎస్ఎఫ్ఐ నాయకులు వడ్ల శ్రీకాంత్,బిజెపి నాయకులు ఎంకనోళ్ల వెంకటేష్,సిఐటియు నాయకులు బీస సాయి బాబా,మాల మహానాడు ప్రతినిధి మహేష్ మాల, టిఆర్ఎస్ పార్టీ నాయకులు జైపాల్, తెలంగాణ పంచాయతీ రాజ్ రాష్ట్ర కార్యదర్శి బాదిపల్లి సిద్ధార్థ , కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు కేకే కృష్ణ ,జాంగారి రవి, సింగపాగ అనిల్ కుమార్,నాగి సాయిలు,జాంగారి జంగయ్య,ఎర్రోళ్ల జగన్,బొబ్బిలి శ్రీశైలం,బిజినేపల్లి పరంజ్యోతి,చిలకమర్రి యాదయ్య, కటికే పోగు పోగు శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీ, ఎద్దు నర్సింగ్ ,కేశంపేట్ కాంగ్రెస్ నాయకులు గోపని భీమయ్య,ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మంచాల బిక్షపతి,స్టాలిన్ రవీంద్ర, సిహెచ్ నరేష్ ,సింగపాగ శివకుమార్,మల్లేష్, శివకుమార్,చెన్నయ్య, చించేటి మల్లేష్ మహారాజ్,ఉదయ్ కృష్ణ,పెంటయ్య ఎస్. శ్రీశైలం ,చించేటి మల్లేష్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొబ్బిలి పాండు మాదిగ,నాయకులు కల్లేపల్లి బాలరాజ్ మాదిగ,బి.ప్రకాష్ చిన్నగళ్ళ శ్రావణ్ మాదిగ,బీఎస్పీ నాయకులు షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ గుండేటి నర్సింలు,అసెంబ్లీ అధ్యక్షులు సొంటి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి తుప్పరి కుమార్, అసెంబ్లీ కార్యదర్శి కొండేటి మహేందర్,ఫరూక్నగర్ మండల అధ్యక్షులు శివగల ఆంజనేయులు, షాద్నగర్ టౌన్ అధ్యక్షులు నేరటి రాజు, కొందుర్గు మండల అధ్యక్షులు తెలంగాణ రమేష్, కోస్కి రాజు,దొడ్డి యాదగిరి,నాయకులు బి చంద్రయ్య,పొట్ట నరసింహులు, చిలకమారి పరమేశ్వర్, షాద్ నగర్ న్యాయవాదులు దానక్క సంగమేష్,చిర్ర మధుసూదన్, బొమ్మగల రమేష్,ఎం నరేంద్రనాథ్,లింగారం లక్ష్మయ్య, జర్నలిస్టు మిత్రులు మైలారం సుబ్రహ్మణ్యం,పి. రవికుమార్,పెద్ది రవితేజ,గునుగుర్తి రాజశేఖర్,మల్లాపురం భాస్కర్,కే.రవీందర్, న్యాయవాది నర్సింగారావు,డి కృష్ణ, కే సంపత్ కుమార్,ఆర్ సుందర్ శంకర్ విడిఎ మెంబర్, సిపిఎం పార్టీ నాయకులు శీను నాయక్, ఆర్.సురేందర్,ఆర్ శివకుమార్, సుదర్శన్, గడ్డం జంగయ్య, మైలారం విశాల్, రంజిత్ కుమార్ కొత్తూరు,టి.రమేష్ ఎంఆర్పిఎస్ కొత్తూర్, టి శివకుమార్ కళాకారుల సంఘం ప్రతినిధి,అనిల్ కుమార్ కొత్తూరు, తదితరులు పాల్గొన్నారు.

# రెండో టెస్టులో గిల్ ఆడతాడా?



భారత్, సౌత్ ఆఫ్రికా మధ్య రెండవ టెస్ట్ నవంబర్ 22న గౌహతిలో ప్రారంభం కానుంది. అంతకుముందు టీమిండియాకు పెద్ద ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది. ఈ టెస్టులో టీమ్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆడటం దాదాపుగా కష్టమని తెలుస్తోంది. కోల్‌కతా టెస్టు సందర్భంగా అతనికి నెక్ స్పాజమ్ వచ్చింది. దీని వల్ల గిల్ ఆసుపత్రిలో కూడా చేరాడు. తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ మధ్యలోనే రిటైర్డ్ హర్ట్ గా వెళ్లిపోయిన గిల్ రెండో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్‌కు దిగలేదు. ఇప్పుడు గిల్ నవంబర్ 18న ఈడెన్ గార్డెన్స్ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదు. కెప్టెన్ కోలుకోవడానికి ఇంకా 5 నుండి 7 రోజులు పట్టవచ్చని తెలుస్తోంది. గిల్ కోలుకుంటున్నాడని తెలిపిన బోర్డు.. రెండో టెస్టులో ఆడటంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుత సమాచారం ప్రకారం, శుభ్‌మన్ గిల్ జట్టుతో గౌహతికి వెళ్తాడు అని బీసీసీఐ తెలిపింది. కానీ జట్టుతో పాటు గౌహతికి వెళ్లినా కూడా రెండో టెస్టులో గిల్ ఆడకపోవచ్చు. తనకు ఇప్పుడు విశ్రాంతి అవసరం. రెండో టెస్టులో గిల్ ఆడటంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని బోర్డు పేర్కొంది. గిల్ ఆడకపోతే, రిషబ్ పంత్ రెండో టెస్టులో కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. టీమ్ మేనేజ్‌మెంట్ పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకుంటుంది. అయితే భారత్ ప్లేయింగ్ %శ×%లో పెద్ద మార్పులు చేసేందుకు సిద్ధంగా ఉందని సంకేతాలు స్పష్టంగా ఉన్నాయి. యువ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని అధికారికంగా టెస్ట్ జట్టులోకి చేర్చుకుంది. ఈడెన్ గార్డెన్స్ టెస్టుకు ముందు నితీష్ ను రిలీజ్ చేసింది. తద్వారా అతను ఇండియా %ూ% జట్టులో భాగం అయ్యాడు. గౌహతి టెస్టులో గిల్ అందుబాటులో ఉండటం అనుమానంగా మారడంతో సెలెక్టర్లు వెంటనే నితిష్ రెడ్డిని తిరిగి పిలిపించారు.నవంబర్ 18న జట్టు ప్రత్యామ్నాయ శిక్షణా శిబిరంలో నితిష్ రెడ్డి పాల్గొన్నాడు. అతడు జట్టులో చేరడంతో భారత్ ప్లేయింగ్ ఎలెవన్ లో మార్పులు చేయడం ఖాయం. గిల్ ఆడకపోతే నితీష్ రెడ్డికి నేరుగా ప్లేయింగ్ %శ×%లో అవకాశం లభిస్తుంది. సీనియర్లు సైతం ఇదే అభిప్రాయంతో ఉన్నారు.నితీష్ రెడ్డి తన టెస్ట్ కెరీర్‌లో 9 మ్యాచ్‌లు ఆడి 386 పరుగులు చేశాడు. ఇందులో ఒక అద్భుతమైన సెంచరీ ఉంది. అది కూడా ఆస్ట్రేలియాపై చేయడం విశేషం. బౌలింగ్‌లో 8 వికెట్లు తీశాడు. 2024లో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత ఈ తెలుగు తేజం నిరంతరం భారత క్రికెట్ జట్టు సెలక్షన్ కమిటీ ఫోకస్‌లో ఉన్నాడు. గిల్ అందుబాటులో లేకపోతే కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. లేనిపక్షంలో రాహుల్ కు తాత్కాలిక కెప్టెన్సీ బాధ్యత అప్పగించే అవకాశం లేకపోలేదు.

# కామెరాన్ గ్రీన్ పై కన్నేసిన సన్ రైజర్స్ హైదరాబాద్



సన్ రైజర్స్ హైదరాబాద్.. మినీ వేలంలో పోటీకి సిద్ధమైంది. కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కోరుతున్న ఆ ప్లేయర్ కోసం గట్టిగా పోటీ పడనుంది. ఐపీఎల్ ఫ్రాంచైజీలన్నీ కూడా తమ కోర్ టీంపై నమ్మకాన్ని ఉంచాయి. ముఖ్యంగా బెంచ్‌కే పరిమితమైన ప్లేయర్స్, నిలకడలేమి ఆటగాళ్లకు గుడ్ బై చెప్పేయడానికి సిద్ధమయ్యాయి. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ విషయానికొస్తే.. ట్రావిస్ హెడ్‌ను ముంబై టీంకు ట్రేడ్ చేసి.. రోహిత్ శర్మను తీసుకుంటుందని.. అలాగే హెన్రిచ్ క్లాసెన్‌ను వేలంలోకి వదిలేసి.. మళ్లీ కొనుగోలు చేస్తుందని టాక్ వినిపించింది. అయితే వీటన్నింటినీ పటాపంచలు చేస్తూ కావ్యపాప.. తన కోర్ టీంపై మళ్లీ భరోసాతో ముందుకు వెళ్తోంది. కావ్యా పాప కోర్ టీం విషయానికొస్తే.. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ కచ్చితంగా మరోసారి ఓపెనింగ్ బ్యాటర్లుగా బరిలోకి దిగనున్నారు. అలాగే మిడిలార్డర్‌లో ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ ఉండకనే ఉన్నారు. ఆ తర్వాత నితీష్ కుమార్ రెడ్డి, అనికేట్ దిగనుండగా.. వీరికంటే ముందు మరో ఆల్‌రౌండర్-కమ్ ఫినిషర్ రోల్ కోసం ఓ ప్లేయర్‌ను వేలంలో కొనుగోలు చేయడానికి హైదరాబాద్ యాజమాన్యం ఆసక్తిగా చూస్తోంది. కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కూడా అతడి కోసం కోట్లు అయినా ఖర్చు చేయాలని చెప్పాడట. అతడెవరో కాదు.. కామెరాన్ గ్రీన్. గాయం నుంచి కోలుకున్న ఈ ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్.. అటు వన్డేలు, ఇటు టీ20ల్లో దుమ్ములేపుతున్నాడు. అలాగే మరికొన్ని రోజుల్లో యాషెస్ టెస్ట్ సిరీస్ ప్రారంభం అవుతుండటంతో.. అందరి ఫోకస్ అతడిపైనే పడింది. ఇక్కడ కామెరాన్ గ్రీన్ కోసం హైదరాబాద్‌కు మినీ వేలంలో గట్టి పోటీ ఎదురయ్యేలా కనిపిస్తోంది. అటు కేకేఆర్, చెన్నై కూడా ఈ ఆల్‌రౌండర్ కోసం పోటీ పడుతున్నాయి. మరి ఎవరికి దక్కుతాడో చూడాలి.

# నంబర్ 1 స్థానం కోల్పోయిన రోహిత్ శర్మ

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మకి అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో స్వల్ప షాక్ తగిలింది. కేవలం మూడు వారాల పాటు నంబర్-1 స్థానంలో కొనసాగిన రోహిత్ శర్మ, ఆ కిరీటాన్ని ఇప్పుడు కోల్పోయాడు. ఆస్ట్రేలియా పర్యటనలో హాఫ్ సెంచరీ, సెంచరీ ఇన్నింగ్స్‌ల ద్వారా నంబర్-1 స్థానానికి చేరుకున్న రోహిత్, తాజా ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి పడిపోయాడు. అయితే రోహిత్ శర్మను వెనక్కి నెట్టిన ఆ న్యూజిలాండ్ బ్యాటర్, అతడి కంటే కేవలం ఒక్క పాయింట్ మాత్రమే ముందుండటం విశేషం. ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ డారిల్ మిచెల్ అగ్రస్థానానికి చేరుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన మొదటి వన్డేలో మిచెల్ సెంచరీ (119 పరుగులు, 118 బంతులు) చేయడంతో, ఈ ప్రదర్శన అతడికి ర్యాంకింగ్‌లో బాగా కలిసొచ్చింది. అంతకుముందు మూడో స్థానంలో ఉన్న మిచెల్, ప్రస్తుతం 782 రేటింగ్ పాయింట్స్ తో నంబర్-1 స్థానాన్ని దక్కించుకున్నాడు. రోహిత్ శర్మ ఇప్పుడు 781 రేటింగ్ పాయింట్స్ తో రెండో స్థానానికి పడిపోయాడు. ఆఫ్ఘనిస్తాన్ ఆటగాడు ఇబ్రహీం జద్రాన్ మూడో స్థానంలో ఉన్నాడు. డారిల్ మిచెల్ అగ్రస్థానానికి చేరుకోవడం న్యూజిలాండ్ క్రికెట్ చరిత్రలో ఒక అరుదైన రికార్డు. ఎందుకంటే సుమారు



47 సంవత్సరాల తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన ఒక బ్యాటర్ వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్-1 స్థానాన్ని దక్కించుకోవడం ఇదే తొలిసారి. ఇంతకుముందు 1979 సంవత్సరంలో గ్లెన్ టర్నర్ నంబర్-1 వన్డే బ్యాటర్‌గా నిలిచాడు. డారిల్ మిచెల్ ఈ ఏడాది (2025) అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఈ సంవత్సరం 16 ఇన్నింగ్స్‌లలో 54.35 సగటుతో 761 రన్స్ చేశాడు. రోహిత్ శర్మ వన్డే ర్యాంకింగ్‌లో కేవలం ఒక్క పాయింట్ తేడాతో వెనుకబడటం వలన నంబర్-1 స్థానాన్ని తిరిగి దక్కించుకోవడానికి అతనికి వెంటనే ఒక చక్కటి అవకాశం ఉంది. నవంబర్ 30 నుంచి భారత్, సౌతాఫ్రికాతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్‌లోని మూడు మ్యాచ్‌లలోనూ రోహిత్ శర్మ మంచి ప్రదర్శన చేస్తే, డారిల్ మిచెల్‌ను దాటి మళ్లీ అగ్రస్థానాన్ని సొంతం చేసుకోవడం ఖాయం. రోహిత్ శర్మ ప్రస్తుతం టీ20, టెస్ట్ ఫార్మాట్‌ల నుంచి రిటైర్మెంట్ తీసుకుని కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో డారిల్ మిచెల్ (782), రోహిత్ శర్మ (781) మొదటి రెండు స్థానాల్లో ఉన్నారు. ఆ తర్వాత, ఇబ్రహీం జద్రాన్ (764), శుభమాన్ గిల్ (745), విరాట్ కోహ్లీ (725) వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగుతున్నారు. భారత బ్యాటర్లలో శ్రేయస్ అయ్యర్ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని ఎనిమిదో స్థానానికి చేరుకున్నాడు. శ్రీలంక ఆటగాడు చరిత్ అసలంక 3 స్థానాలు దిగజారి తొమ్మిదో స్థానానికి పడిపోవడం వలన బాబర్ ఆజం (ఆరో స్థానం), హ్యారీ టెక్టర్ (ఏడో స్థానం) లకు కూడా ర్యాంకుల్లో ప్రయోజనం కలిగింది.

# భారత్‌కు ఘోర పరాజయం..!

- 2-1తో భారత్-ఏ జట్టు సిరీస్ కైవసం





సౌతాఫ్రికా-ఏతో అనధికార మూడు వన్డేల సిరీస్‌లో భారత్-ఏకు ఘోర పరాజయం ఎదురైంది. రాజ్‌కోట్ వేదికగా బుధవారం జరిగిన ఆఖరి మ్యాచ్‌లో తిలక్ వర్మ సారథ్యంలోని భారత్-ఏ జట్టు 72 పరుగుల తేడాతో చిత్తయ్యింది. ఈ మ్యాచ్‌లో ఓడినా ఈ సిరీస్‌ను భారత్-ఏ జట్టు 2-1తో కైవసం చేసుకుంది. ఆఖరి అనధికార వన్డేలో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లకు 325 పరుగుల భారీ స్కోర్ చేసింది. లుహన్ డ్రీ ప్రిటోరియస్(98 బంతుల్లో 9 ఫోర్లు, 6 సిక్స్‌లతో 123), రివల్డో మూన్‌సమీ(130 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్స్‌లతో 107) సెంచరీలతో రాణించారు. భారత్-ఏ బౌలర్లలో ఖలీల్ అహ్మద్, ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణా రెండేసి వికెట్లు తీసారు.అనంతరం భారత్ 49.1 ఓవర్లలో 252 పరుగులకు ఆలౌటైంది. ఆయుష్ బదోని(66 బంతుల్లో 8 ఫోర్లతో 66), ఇషాన్ కిషన్(67 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీలతో రాణించగా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. కెప్టెన్ తిలక్ వర్మ(11), అభిషేక్ శర్మ(11), రుతురాజ్ గైక్వాడ్(25) దారుణంగా విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్లలో పీటర్(4/48) నాలుగు వికెట్లు తీయగా.. మోరెకి(2/56) రెండు వికెట్లు పడగొట్టాడు. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌కు సన్నాహకంగా ఈ మూడు అనధికార వన్డేలను నిర్వహించారు. ఈ టోర్నీలో రాణించిన ఆటగాళ్లకు భారత వన్డే జట్టులో చోటు దక్కే ఛాన్స్ ఉంది. ఈ సిరీస్‌లో రుతురాజ్ గైక్వాడ్ 117, 68 పరుగులతో రాణించాడు. అతనికి సౌతాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌లో అవకాశం దక్కవచ్చు. ఈ మూడు వన్డేల్లో తిలక్ వర్మ, అభిషేక్ శర్మ తీవ్రంగా నిరాశపర్చారు. నవంబర్ 30 నుంచి భారత్, సౌతాఫ్రికా మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. తొలి వన్డే రాంచీ వేదికగా జరగనుండగా.. రెండో వన్డే డిసెంబర్ 3న రాయ్‌పూర్, డిసెంబర్ 6న వైజాగ్ వేదికగా మూడో వన్డే జరగనుంది.

# రింకూ సింగ్ భారీ శతకం..



ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీలో టీమిండియా హిట్టింగ్ సెన్సేషన్ రింకూ సింగ్ దుమ్మురేపుతున్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లోనూ తనదైన బ్యాటింగ్‌తో శతకాల మోత మోగిస్తున్నాడు. ఈ దేశవాళీ టోర్నీలో ఉత్తరప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న రింకూ సింగ్.. తమిళనాడుతో బుధవారం డ్రాగా ముగిసిన మ్యాచ్‌లో భారీ శతకంతో చెలరేగాడు.247 బంతులాడిన రింకూ సింగ్ 17 ఫోర్లు, 6 సిక్స్‌లతో 176 పరుగుల భారీ స్కోర్ చేశాడు. తృటిలో డబుల్ సెంచరీ చేజార్చుకున్నాడు. దాంతో ఈ మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 145.1 ఓవర్లలో 460 పరుగుల భారీ స్కోర్ చేసింది. 5 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన తమిళనాడు ఆఖరి రోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్లకు 103 పరుగులు చేసింది.ఫలితం తేలే పరిస్థితి లేకపోవడంతో ఇరు జట్ల కెప్టెన్లు డ్రాకు అంగీకరించారు. దాంతో నిర్ణీత సమయం కంటే ముందే ఈ మ్యాచ్ ముగిసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన తమిళనాడు 455 పరుగుల భారీ స్కోర్ చేసింది. బాబా ఇంద్రజిత్(149), ఆండ్రూ సిద్దార్థ్(121) సెంచరీలతో రాణించారు. రింకూ సింగ్ భారీ శతకంతోనే ఈ మ్యాచ్‌లో యూపీ ఓటమిని తప్పించుకుంది. ఆంధ్రతో జరిగిన తొలి రంజీ మ్యాచ్‌లోరూ రింకూ సింగ్ 165 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ మ్యాచ్ కూడా ఫలితం తేలకుండా డ్రాగానే ముగిసింది. రింకూ సింగ్‌కు ఇది 9వ ఫస్ట్ క్లాస్ సెంచరీ. వరుసగా రెండో 150o స్కోర్. 52 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 59.07 యావరేజ్‌తో రాణించిన రింకూ సింగ్‌పై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. తమిళనాడు, ఆంధ్ర స్పిన్నర్లను రింకూ సమర్థవంతంగా ఎదుర్కోవడంతో సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌కు రింకూ సింగ్‌ను తీసుకోవాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. కోల్‌కతా వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో స్పిన్ బౌలింగ్ ఆడలేక టీమిండియా 30 పరుగుల తేడాతో ఓడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రెండో టెస్ట్‌కు రింకూ సింగ్‌ను తీసుకోని తుది జట్టులో అవకాశం ఇవ్వాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. యూపీ తరపున ఐదో స్థానంలో ఆడుతూ అద్భుతంగా రాణిస్తున్న రింకూ సింగ్‌ను టీమిండియాలో కూడా అదే స్థానంలో ఆడించాలని గంభీర్‌కు నెటిజన్లు సూచిస్తున్నారు. భారత టీ20 టీమ్‌లో భాగంగా ఉన్న రింకూ సింగ్.. తుది జట్టులో చోటు దక్కించుకోలేకపోతున్నాడు.

# అండర్ 14, 16 క్రీడా టోర్నీలను రద్దు చేయండి

- ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీం కోర్టు



దేశ రాజధాని న్యూఢిల్లీలో అండర్ 14, 16 క్రీడా టోర్నీలను రద్దు చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రస్తుతం ఢిల్లీలో నెలకొన్న వాయు కాలుష్యంపై చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.అండర్ 16, అండర్ 14 ఇంటర్ జోనల్ క్రీడా టోర్నీలను నిర్వహించేందుకు సిద్ధమవుతున్న ఢిల్లీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయవాది అపరాజితా సింగ్ వేసిన పిటిషన్‌ను బీఆర్ గవాయ్-కే వినోద్ చంద్రన్ ధర్మాసనం బుధవారం విచారించింది.ఈ కాలుష్యం మధ్య క్రీడా టోర్నీలు నిర్వహిస్తే.. పిల్లలను గ్యాస్ చాంబర్స్‌లో పెట్టినట్లవుతుందని, వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని కోర్టు వ్యాఖ్యానించింది. కాలుష్యం తగ్గేవరకు పాఠశాలల్లో క్రీడా టోర్నీలు నిర్వహించవద్దని, సురక్షిత ప్రాంతాల్లో ఈ టోర్నీలు నిర్వహించాలని సూచించింది. అవసరమైతే కాలుష్యం తగ్గే వరకు టోర్నీలను వాయిదా వేయాలని పేర్కొంది. ఈ మేరకు ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్‌కు సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. కాలుష్యం తీవ్రంగా ఉండే నవంబర్, డిసెంబర్ నెలల్లో ఎలాంటి క్రీడా ఈవెంట్స్ నిర్వహించవద్దని పేర్కొంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## 24ఏళ్లు పూర్తి చేసుకున్న అమృతం సీరియల్




తెలుగు టీవీ చరిత్రలో సువర్ణాధ్యాయంగా నిలిచిన కామెడీ సిట్‌కామ్ 'అమృతం' ప్రసారమై 24 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో అభిమానులు, సినీ ప్రముఖులు ఈ సీరియల్ జ్ఞాపకాలను పంచుకుంటూ పోస్టులతో సందడి చేస్తున్నారు. 2001 నవంబర్ 18న జెమిని టీవీలో ప్రారంభమైన ఈ సిట్‌కామ్ 2007 నవంబర్ 18 వరకు విజయవంతంగా ప్రసారమైంది. ఆరు సంవత్సరాలలో దాదాపు 313 ఎపిసోడ్‌లతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. 'అమృతం' కేవలం కామెడీ సీరియల్ మాత్రమే కాదు మధ్య తరగతి జీవితంలోని సమస్యలు, ఆశలు, నిరాశలను హాస్యం రూపంలో అద్దం పట్టించింది. ప్రముఖ నిర్మాత, రచయిత గుణ్ణం గంగరాజు ఈ హాస్య ధారావాహికను సృష్టించి, నిర్మించగా.. అమృతం పాత్రలో శివాజీ రాజా, నరేష్, హర్షవర్ధన్ కాలానికి అనుగుణంగా నటించారు. అంజి పాత్రలో గుండు హనుమంతురావు నటించగా.. సర్వం పాత్రలో వాసు ఇంటూరి, అప్పాజీ పాత్రలో శివన్నారాయణ నరిపెద్ది నటించి మెప్పించారు.



### నిన్న అదితి..నేడు శ్రియా

## నకిలీ వాట్సప్ క్రియేట్ చేసిన దుండగులు

నటి అదితిరావు హైదరి పేరుతో ఇటీవల నకిలీ వాట్సప్ క్రియేట్ చేసి ఒక వ్యక్తి ఫొటోగ్రాఫర్లకు మెసేజ్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో నటి శ్రియ శరణ్ ఈ నకిలీ వాట్సప్ బారినపడ్డారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. అభిమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వాట్సప్ ఎవరిదో నాకు తెలియదు. దయచేసి ఇలాంటివారితో చాట్ చేసి మీ విలువైన సమయాన్ని వృథా చేసుకోకండి. ఇలా జరగడం నాకు బాధగా ఉంది. ఇది నేను కాదు.. ఈ నంబర్ నాది కాదు. దురదృష్టం ఏంటంటే.. ఈ వ్యక్తి నా సన్నిహితులను నేను కలిసి వర్క్ చేయనున్న వారికి మెసేజ్‌లు చేస్తున్నాడు. అందరూ అప్రమత్తంగా ఉండండి అంటూ శ్రియ తెలిపారు. తన పేరు, ఫొటో వినియోగిస్తూ ఓ వ్యక్తి ఫొటోగ్రాఫర్లను మోసం చేస్తున్నాడని, అలాంటి ఫేక్ అకౌంట్ నుంచి జాగ్రత్తగా ఉండాలంటూ నటి అదితిరావు హైదరి ఇటీవల విజ్ఞప్తి చేశారు. 'నా పేరుతో పాటు ఫొటోను ప్రొఫైల్‌గా పెట్టుకొని.. ఫొటోషూట్స్ పేరిట పలువురు ఫొటోగ్రాఫర్లకు మెసేజ్ చేస్తున్నట్లు తెలిసింది. ఫొటోషూట్ లాంటి వాటికోసం ఎవరినైనా కాంటాక్ట్ అవ్వాలన్నా.. నేను వ్యక్తిగత ఫోన్ నంబరు వాడను. నా టీమ్ ద్వారానే వారిని సంప్రదిస్తుంటా. ఒకవేళ మీకు ఇలాంటి మెసేజ్‌లు వస్తే.. మా ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా తెలియజేయండి' అని పేర్కొన్నారు.



## భయపెట్టనున్న అల్లరి నరేశ్..

### హారర్ థ్రిల్లర్‌కు సెన్సార్ క్లియర్




విలక్షణ నటుడు అల్లరి నరేశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న హారర్ థ్రిల్లర్ '12%ూ% రైల్వే కాలనీ' విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని %ఖ/ూ% సర్టిఫికెట్‌ను పొందింది. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ అధికారికంగా ప్రకటించింది. అనేక మలుపులతో కూడిన ఈ థ్రిల్లర్‌ను ఆస్వాదించడానికి సిద్ధంగా ఉండాలని ప్రేక్షకులకు సూచించింది. ఈ సినిమాకు 'పొలిమేర', 'పొలిమేర 2' చిత్రాలతో ప్రసిద్ధి చెందిన డా. అనిల్ విశ్వనాథ్ కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు అందించడంతో పాటు షోరన్నర్‌గా కూడా వ్యవహరించారు. నాని కాసరడ్డ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. దర్శకత్వంతో పాటు ఎడిటింగ్ బాధ్యతలను కూడా ఆయనే నిర్వర్తిస్తున్నారు. శ్రీనివాసా చిట్టూరి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ టీజర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఇందులో అల్లరి నరేశ్ ఎంతో సీరియస్ పాత్రలో కనిపించారు. టీజర్‌లో దెయ్యాలు కొందరికే ఎందుకు కనిపిస్తాయంటూ వినపడే వాయిస్ ఓవర్, ఉత్కంఠభరితమైన సన్నివేశాలు సినిమా నేపథ్యాన్ని తెలియజేశాయి. చివర్లో అల్లరి నరేశ్ ఒకరిని కాల్చి చిరునవ్వుతో కనిపించడం ప్రేక్షకులలో క్యూరియాసిటీని పెంచింది. ఈ చిత్రంలో 'పొలిమేర' ఫేమ్ డా. కామాక్షి భాస్కర్ల కథానాయికగా నటిస్తుండగా, సాయి కుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ సినిమా, నవంబర్ 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.

## వారణాసి నుంచి రణకుంభ పాట విడుదల




దిగ్గజ దర్శకుడు రాజమౌళి, మహేశ్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం వారణాసి. ఈ సినిమాకు కేఎల్ నారాయణ నిర్మాతగా వ్యవవహరిస్తుండగా ఎంఎం కీరవాణి సంగీత అందించబోతున్నాడు. ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా కుంభ అనే పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే ఇటీవలే ఈ మూవీ గ్లోబ్ ట్రాటర్ పేరుతో ఈవెంట్‌ను జరుపుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇందులో పాడిన పృథ్వీరాజ్‌కి సంబంధించిన 'రణ కుంభ' పాటను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. 'ప్రళయం ప్రళయం' అంటూ సాగే ఈ పాట గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది. 'వారణాసి' సినిమాకు సంబంధించి ఇటీవలే రామోజీ ఫిల్మ్ సిటీలో గ్లోబ్ ట్రాటర్ అనే పేరుతో ఈవెంట్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుక మొదట ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో మాత్రమే స్ట్రీమింగ్ అయ్యింది. అయితే తాజాగా ఈ వేడుకకు సంబంధించిన మొత్తం వీడియోను చిత్రబృందం యూట్యూబ్ వేదికగా వదిలింది. గంట 37 నిమిషాల నిడివి కలిగిన ఈ వీడియో ప్రస్తుతం డిజిటల్ వేదికగా వైరల్‌గా మారింది. కాగా ఈ వేడుకకు సంబంధించిన వీడియోకు వీక్షకుల సంఖ్య కూడా పెరుగుతోంది.

## మరో వివాదంలో ధనుష్


### టీవీ నటి మాన్యా ఆనంద్ సంచలన వ్యాఖ్యలు





నిత్యం ఏదో ఓ వార్తలో ప్రధానంగా నిలిచే తమిళ స్టార్ హీరో ధనుష్ పై మరో కొత్త వివాదం రేగింది. ఈసారి ప్రముఖ టీవీ నటి మాన్యా ఆనంద్ చేసిన సంచలన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె వెల్లడించిన విషయాలు ఇప్పుడు తమిళ సినీ పరిశ్రమలో పెద్ద కలకలం రేపుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. ధనుష్ హీరోగా చేస్తున్న ఓ సినిమాలో ముఖ్యమైన పాత్ర ఇస్తామని చెప్పి ఆయన మేనేజర్ శ్రేయాస్ తనను సంప్రదించాడని, నేను కూడా 'ఒక మంచి అవకాశం వస్తుందని నిజంగా నమ్మాను. కానీ రోజులు గడిచేకొద్దీ వాళ్లు అడిగిన మాటలు, ప్రవర్తన చూసి నేను షాక్ అయ్యానని పేర్కొంది. 'పాత్ర కోసం కొన్ని కమిట్‌మెంట్‌లు ఇవ్వాలి' అని సూచిస్తూ, ధనుష్‌తో 'అడ్జస్ట్మెంట్' చేయాలని ఒత్తిడి తెచ్చినట్లు ఆమె ఆరోపించింది. వారి అసలు ఉద్దేశం త్వరగానే తెలుసుకుని నేను జాగ్రత్త పడ్డానని కానీ పాత్ర కోసం మహిళలపై ఇలాంటి ఒత్తిడి తేవడం చాలా తప్పని మాన్యా ఇంటర్వ్యూలో తెలిపింది. ఆ విషయం నన్ను తీవ్రంగా కలచివేసిందని వివరించింది. ఇంకా మాన్యా మాట్లాడుతూ..ఇలాంటి ఒత్తిళ్లు, 'అడ్జస్ట్మెంట్' పేరుతో జరిగే అనైతిక డిమాండ్లు చిత్రపరిశ్రమలో ఇంకా కొనసాగుతున్నాయని, కొత్తగా వచ్చే నటీమణులు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు భయంతో బయట పెట్టలేరని, ఈ విషయాలు బహిరంగంగా చెప్పడానికి చాలా ధైర్యం కావాలని, తనలాంటి వారు మాట్లాడితేనే మార్పు వస్తుందని ఆమె అన్నారు. అయితే.. అమె ఈ ఘటన ఎప్పుడు జరిగింది, ఏ సినిమా విషయంలో చోటు చేసుకున్నది, ఇప్పుడే ఎందుకు బయట పెట్టిందనే విషయాలు మాత్రం చెప్పలేదు.అయితే అయితే ధనుష్, లేదా ఆయన టీమ్, మేనేజర్ శ్రేయాస్ ఈ ఆరోపణలపై ఇప్పటి వరకు ఎవరూ స్పందించలేదు. అయితే.. వైరల్‌గా మారిన ఈ వివాదంపై అరోపణలు చేసిన నటి మాన్యా ఆనంద్ స్పందించి ఇన్స్టాలో ఓ న్యూస్ షేర్ చేసుకుంది. నా ఇంటర్వ్యూ అధారంగా చాలా ఛానళ్లు ధనుష్‌పై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నాయని స్పష్టం చేసింది. దయచేసి ఒరిజినల్ వీడియోను చూసి ఓ నిర్ణయానికి వచ్చి మట్లాడండి అని కోరింది. నన్ను సంప్రదించిన వ్యక్తి తన పేరు శ్రేయాస్ అని చెప్పుకుంటూ సినిమాకి అవకాశాలు ఇస్తానని మాట్లాడిన వ్యక్తి నిజమైనవాడు కాకపోవచ్చని నేను ఆ వీడియోలో స్పష్టంగా పేర్కొన్నానని, ఆ నంబర్‌ను ధనుష్ సర్ టీమ్‌కు పంపించి నిజానిజాలు తెలుసుకుంటానని కూడా చెప్పానని వివరించింది.

## ఆంధ్రా కింగ్ తాలూకా ట్రైలర్ విడుదల



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా దర్శకుడు పి. మహేష్ బాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్–మెర్విన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే ఈ చిత్రంలో రామ్.. ఒక సూపర్ స్టార్‌కి వీరాభిమానిగా కనిపించనున్నారు. కన్నడ స్టార్ ఉపేంద్ర గారు పోషించిన 'ఆంధ్రా కింగ్' పాత్రకు రామ్ ఎంతటి డైహార్డ్ ఫ్యాన్ అనే అంశాన్ని ట్రైలర్ హైలైట్ చేసింది. రామ్ పోతినేని ఎనర్జీ, మాస్ డైలాగ్స్ టీజర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ వంటి ప్రముఖ నటులు ఇతర ముఖ్యపాత్రల్లో కనిపిస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613